నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
20 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల



## యోగి వేమన చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: సరళమైన తెలుగు భాషలోనే భారతీయ తత్వవేత్త కవిగా శ్రీ యోగి వేమన గొప్ప పేరుగాంచారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. శ్రీ యోగి వేమన జయంతి కార్యక్రమం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జరిగింది. ఏర్పాటుచేసిన శ్రీ యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, బిసి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి బి అర్జున్ రావు, కలెక్టరేట్ ఏవో కె గోపికృష్ణ, పర్యవేక్షకులు జి.రమేష్, సహాయ బీసీ సంక్షేమాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో అందుబాటులోకి వైద్యం



నగరం, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో నిర్వహించిన కార్యక్రమంలో గుర్తించిన రోగులు తమ కేస్‌సీట్‌తో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, స్పెషలిస్టు వైద్యులు మీ గ్రామానికే వచ్చి చికిత్స చేస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలని జిల్లా వైద్యశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎవి శేషుకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలున్నా కార్పొరేట్ స్థాయిలో వైద్య చికిత్స పొందేందుకు మంచి అవకాశమన్నారు. ఈ వైద్య శిబిరంలో 300 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం 17 మందిని రిఫర్ చేశారు. కంటి సమస్యలున్న 60 మందికి వైద్య సేవలందించారు. తొలుత అద్దంకివారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు లుక్కా బాపనయ్య శిబిరాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో స్పెషలిస్టు వైద్యులు ఎం. రత్నకుమారి, నగరం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. సురేంద్ర, ధూళిపూడి పిహెచ్‌సి వైద్యాధికారులు నజీలపర్విన్, రెబ్బా జాన్‌ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. బాబురావు, వైద్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ వినియోగంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

## పోలా భాస్కర్ ఐఏఎస్





బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ఎలక్ట్రోలర్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఐఏఎస్ ను గౌరవప్రదంగా పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష. అనంతరం జనాభా సంఖ్యకు ఓటర్ల నిష్పత్తికి వ్యత్యాసం ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టితో అధికారులు విచారణ చేయాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఆదేశించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. ఫామ్-8 కింద వచ్చిన దరఖాస్తులలో పొరుగు నియోజకవర్గాలు, పక్క జిల్లాలు, పొరుగు రాష్ట్రాల వారిని నిశితంగా పరిశీలించాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ చెప్పారు. మండలాలు, పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయి విచారణ అవసరమన్నారు. శాశ్వత వలసలు గుర్తించాలని, నివాసం ఉండే వారిని నిర్ధారించాలని ఆయన చెప్పారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నవీకరణకు తగినట్లుగా లక్ష్యాలు చేరుకోవాలన్నారు. మీ లాగిన్స్, డిజిటల్ కీ వినియోగంలో అధికారులంతా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు అందిన వెంటనే తగిన ఆధారాలు చూపాలంటూ ఫిర్యాదు చేసిన వారికి చట్టబద్ధంగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నోటీసులు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫిర్యాదులకు తక్షణమే అధికారులు స్పందించాలని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు నిర్వహించిన విచారణ నివేదికను అధికారులు సమగ్రంగా పరిశీలించాలన్నారు.ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లాలో దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగంగా సాగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డి ఆర్ ఓ పి వెంకటరమణ, ఆరు నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధృతి ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా కవి యోగి వేమన అని కళ్ళం హరినాధ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక రామానుజ కూటమి ఆవరణలో యోగి వేమన జయంతి సందర్భంగా సమావేశ మందిరం నందు యోగి వేమన చిత్రపటానికి భృతి అధ్యక్షులు కళ్ళం హరినాధ రెడ్డి,కార్యదర్శి చాపల సుబ్రహ్మణ్యం తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ధృతి అధ్యక్షుడు హరినాధరెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి అని అన్నారు. వేమన పద్యాలు ఆధునిక పరిశోధనలకు ఆధారం అయ్యాయని, సామాన్యులకు సైతం అర్థమయ్యే రేతులో తేలికైన పదజాలంతో వేమన పద్యాలతో తన భావాన్ని ప్రజలకు తెలియజేశారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ వేమన పద్యాల యొక్క గొప్పతనాన్ని , జీవితం స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ దుండి ఏడుకొండల రెడ్డి, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రముఖ సాహితీ బీరం సుందర్రావు తదితరులు పాల్గొని వేమన పద్యాల గురించి ప్రసంగించారు. ధృతి కన్వీనర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ సమర్థవంతంగా సభా సమన్వయం చేశారని ప్రశంసించారు.

## జగన్ అద్భుతమైన ఆలోచన



బాపట్ల,మేజర్‌న్యూస్: మహామహుడు, మహోన్నతుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్మృతి వనం ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ ఆలోచన నుండి ఆవిష్కృతమైన మహత్తర ఘట్టమని శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనకు అసలు సిసలైన అక్షర రూపం ఇచ్చి, ఇంతటి మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్ పేరు ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం ప్రతి తరానికి ఆదర్శప్రాయం అవుతుందని ఉమ్మారెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక మహా సంకల్పం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విజయవాడ మహానగర నడిబొడ్డున ఆవిష్కృతం అవటం, 125 అడుగుల నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి జాతి యావత్తు ఘనమైన నివాళులర్పించిన జనవరి 19వ తేదీ చరిత్రలో చెరగిపోని సంతకంగా మిగిలి ఉంటుందని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం, అంబేద్కర్ ఆలోచనను అక్షరాల అమలు చేస్తూ ఉన్నతమైన, ఆచరణాత్మకమైన, నిర్మాణాత్మకమైన పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందని ఉమ్మారెడ్డి కొనియాడారు. స్మృతి వనం వద్ద లక్షలాదిమంది అం బేద్కర్ కు ఘనమైన నివాళులర్పించడం, ముఖ్యమంత్రి జగన్ పనితీరుకు పై జనంజేజేలు పలకటం ముఖ్యమంత్రి దక్షతకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ నందు అంతర్గత ఉద్యోగ అవకాశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధి లోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్ ల నుండి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయము, బాపట్ల నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కోఆర్డినేటర్ -1, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్-1, అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉర్దూ -1, పోస్ట్ లకు తేది 27.01.2024 సా//. 5.00 గ// లోపు సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరించిన దరఖా స్తుల ను జిల్లావిద్యాశాఖాధికారి, ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కో-ఆ ర్డినేటర్, సమగ్ర శిక్ష. బాపట్ల కార్యాలయము నందు సమర్పించవలెను. ఒకటి కంటే ఎక్కువ పోస్ట్ లకు అప్లై చేయదలచినవారు విడి విడిగా దరఖాస్తులు సమర్పించవలెను. దరఖాస్తులు మరియు ఇతర వివరములకొరకు సంబంధిత ఉపవిద్యా శాఖా ధికారులు మరియు మం డలవిద్యాశాఖాధికారులు కార్యాలయముల నందు కార్యాలయపు పనివేళల్లో సంప్రదించవ చ్చునని తెలిపారు.

## ప్రజలకు సేవ చేసేందుకే ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం:హసీనా భాను



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అగ్రికల్చర్ కళాశాల నుంచి పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు సేవ చేయటానికి వారి ఆరోగ్యం పై అవగాహన సదస్సులను నిర్వహిస్తామని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటన్నిటిని ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించామని అన్నారు.గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామంలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా ప్రత్యేక శిబిరం శుక్రవారం ప్రారంభించారు. ఈ శిబిరం జనవరి 25 వరకు ప్రజలకు సేవ చేయటం జరుగుతుందని తెలిపారు.ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచి ఏ సునీత, జె సంజీవరావు మాట్లాడుతూ మా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ వారికి ముందుగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హసీనా భాను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విద్యతోపాటు సమాజంలో ప్రజలను చైతన్యం చేయడానికి సేవా కార్యక్రమాలు చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు.ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ శ్రీలత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేయటం నిరక్షరాశులు అందరికీ విద్యను బోధించడం ఆరోగ్య సూత్రాలు అంటూ వ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే వీధి విధానాలను ఎన్ఎస్ఎస్ ద్వారా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిషోర్ బాబు, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై బిందియా, గ్రామస్తులు రైతులు సచివాలయ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వరోజు కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహారదీక్షలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 10 వ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహారదీక్షలో న్యాయవాదులు వూస కృష్ణ ,మధు,ఇమ్మడిశెట్టి యల్లమంద, డి బాల కోటేశ్వరరావు, బుర్లే అరుణ్ తన్నీరు మారుతీరావు. పాల్గొన్నారు. కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టం పేద, సామాన్య ప్రజలకు గొడ్డలి పెట్టు అని, ప్రజలందరూ ఈ చట్టం పై అవగాహన పెంచుకొని తక్షణమే ఆ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు చేసిన నినాదాలతో బాపట్ల పాతబస్టాండ్ ప్రాంత మంతయు మారుమ్రోగాయి. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు , డి. ఫిలిప్, , నాగలక్ష్మి,నాగమోహిని,బర్లపూడి నాగ ప్రసాద్ కొసన వీర శేఖర్,తోట రామాంజ నేయులుజనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణలతోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు ఉషారాణి, నాగమోహిని, దివ్య, నాగలక్ష్మి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

22న రాజకీయ పార్టీల ప్రతినిధులకు జాబితాను అందించాలి

జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ పోలా భాస్కర్






ఒంగోలు, మేజర్‌న్యూస్: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ఈ నెల 22వ తేదీన ఓటర్ల జాబితాను అందించాలని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులుతో కలిసి జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ, తుదిజాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యపూరితమైన తప్పులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ. స్థాయిలో పకడ్బందీగా మాన్యువల్ రికార్డును తయారు చేయించి తమ వద్ద భద్రపరచుకోవాలని ఈ.ఆర్.ఓలకు చెప్పారు. తమ లాగిన్ ఐ.డిలను కూడా భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అసాధారణ స్థాయిలో కొత్త ఓటర్లుగా నమోదుకు, తొలగింపునకు వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు వీటికి సంబంధించిన రికార్డులను కూడా సక్రమంగా నిర్వహించుకోవాలని చెప్పారు. అర్హులైన ఓటర్లందరకీ త్వరగా ఫోటో గుర్తింపు కార్డులు (ఎపిక్) అందేలా చూడాలని ఆయన చెప్పగా, ఫిబ్రవరి 15 నాటికి పూర్తి స్థాయిలో ఓటర్లకు చేరేలా చూస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**సిబ్బందిని త్వరగా గుర్తించాలి...**

వచ్చే ఎన్నికలలో విధుల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని త్వరగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ ఆదేశించారు. ఈ విషయంపై ఈ.ఆర్.ఓ.లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకుని, ఈ నెల 22వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంబంధిత ఇతర పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయా అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇప్పటివరకు అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించి తుది జాబితాను వారికి అందజేయాలని చెప్పారు. వీరితో నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని ఈ.ఆర్.ఓలను ఆయన ఆదేశించారు. జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిచేసేందుకు ఉన్న అవకాశాలను కూడా వారికి వివరించాలని కలెక్టర్ చెప్పారు. నామినేషన్ల దాఖలుకు తుది గడువుకు పది రోజుల ముందువరకు జాబితాలో చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులను స్వీకరించడానికి అవకాశం ఉంటుందని, వీరిలో అర్హులతో అనుబంధ జాబితా ప్రచురిస్తామని తెలిపారు. ఈ వివరాలతో నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 22వ తేదీన పత్రికా ప్రకటనలు జారీ చేయాలని ఈ.ఆర్.ఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఈ.ఆర్.ఓలు, పలువురు ఏ.ఈ.ఆర్.ఓ.లు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తా

విజేతలకు బహుమతులు అందజేసిన డాక్టర్ ఉగ్ర





పామూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యేగా గెలిచిన సత్వరమే నియోజకవర్గంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని యర్ర మట్టి గ్రౌండ్ ఉగ్ర యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గం బాగుపడాలంటే యువత 90 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, యిర్రి కోటిరెడ్డి,డోలా శేషాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు ), గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, యలమందల రహీముల్లా, గుత్తి మహేష్, షేక్ సంధాని, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఆరెకొండ హరిప్రసాద్, హజరత్, పత్తుమస్తాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పది కుటుంబాలు టిడిపిలో చేరిక

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఊళ్ళ పాలెం పంచాయితీ బేసిన్ పల్లి పాలెం కి చెందిన పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం కొండెపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పల్లిపాలెం చెందిన తంబు పెద్ద కోటేశ్వరరావు, చిన్న కోటేశ్వరరావు, సిద్దు, నరసింహారావు, శీను, అంజయ్య లతోపాటు వీరికి చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఊళ్ళ పాలెం తెలుగు దేశం పార్టీ నాయకులు బైరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి కృష్ణ చైతన్య, కొక్కిలిగడ్డ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయం నిర్మాణానికి పమిడి రమేష్ విరాళం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల గ్రామంలో దేవాలయం నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పమిడి రమేష్ రెండు లక్షలు రూపాయలు విరాళంగా అందచేశారు. మండలం మారెళ్ళ గ్రామంలో నిర్మిస్తున్న పోలేరమ్మ గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కొరకు తెదేపా నాయకులు వ్యాపారవేత్త పమిడి రమేష్ రెండు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

శుక్రవారం ఆయన ప్రతినిధి నవ్వులూరి విద్య సాగర్, మాజీ ఎంపీపీ మందల వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస రావు, మారెళ్ళ మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నగదును దేవాలయం వద్ద అంద జేశారు. దేవస్థానం కమిటీ సభ్యులు కొనంకి నరేంద్ర, చిరుమామిళ్ల చిన అంజయ్య, పురిమెట్ల పేరయ్య, వాళ్ళంరెడ్డి లక్ష్మి రెడ్డి, మర్రిపూడి వెంకటరావు, చిరుమామిళ్ల సుబ్బారావు, చొప్పరపు మల్లిఖార్జున అందచేశారు.

# కోటి మంది ప్రజలతో అంగన్వాడీ ఉద్యమానికి మద్దతు

ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత 39 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఉద్యమానికి మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో బాగంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. శుక్రవారం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణపురం లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఐద్వా నగర కార్యదర్శి జీ. ఆదిలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలు ప్రభుత్వ ఆదేశం ధిక్కరిస్తున్నారని ఉద్యోగాల నుండి తొలగిస్తామనటం అవివేకం అన్నారు. దేశంలోని ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ 26,000 వేలు ఉండాలని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును అమలు చేయకుండా కోర్టు తీర్పును ధిక్కరిస్తున్నది ప్రభుత్వమేనని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి న్యాయ సమ్మతమైన సమస్యలన్నీ పరిష్కరించాలని యస్మాను వెనక్కు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు పి.కృష్ణవేణి, జి.ఉషారాణి, కె.అరుణ, యన్.హరిణి, తదితరులు పాల్గొన్నారు.

# సమత వృద్ధాశ్రమంలో నవయుగ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం

డిజే పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు కంటి వైద్య సేవలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పుట్టిన రోజును పురస్కరించుకొని నవయువ ఫౌండేషన్ అధినేత కొమ్మినేని మస్తాన్ చౌదరి ఆధ్వర్యంలో నగరంలోని సమత వృద్ధాశ్రమంలో స్మార్ట్ విజన్ కంటి హాస్పటిల్ సహకారంలో వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు వైద్యుల సలహాల మేరకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు చేసి అనంతరం కంటికి సంబంధించి శస్త్ర చికిత్సలు గురించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం వృద్ధులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవయుగ ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మినేని మస్తాన్ చౌదరితో పాటు మాదా సురేష్ చౌదరి, డీసీ చౌదరి, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళమాదాసు సాయి నాయుడు, స్మార్ట్ విజన్ కంటి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఒక వరం



కనిగిరి, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని పునుగోడు పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైద్యశాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జబ్బులను గుర్తించి కార్పొరేట్ వైద్యశాలల్లో ప్రభుత్వం ఉచితంగా వైద్యం చేయిస్తుందని పేర్కొన్నారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మయ్య, ఎంపిడిఓ జె.మల్లికార్జునరావు, వాగుపల్లి సర్పంచ్ గోవిందారెడ్డి, చిన్న ఇర్లపాడు సర్పంచ్ బాబు, కనిగిరి రూరల్ యూత్ లీడర్ సంగటి మహేంద్ర రెడ్డి, ఉడుముల మధుసూదన్ రెడ్డి, పిచ్చిరెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, చెన్న కేశవ, ఏఎన్ఎంలు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉండటం నా కర్తవ్యం: వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 1వ వార్డు కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రావినూతల మరియదాసు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అదే వార్డు నందు తెలుగుదేశం పార్టీ నాయకురాలు బీరం మరియమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆమెను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం నా వంతు సహాయం అందిస్తాను చెప్పి అభయమిచ్చిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం



కొల్లూరు,మేజర్‌న్యూస్: స్వరాజ్య మైదానం విజయవాడలో 18 ఎకరాలలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు బస్సులలో వెళ్లారు. కొల్లూరులో ఈ బస్సు యాత్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో ఐ. సత్యనారాయణ రావు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మురాల రాంబాబు, వైసిపి పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ, ఐల సుబ్బారావు, వివిధ గ్రామ సర్పంచులు, ఆళ్ళమూడి మధు, కూచిపూడి మోషే, మాతంగి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మెళకువలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో వేటపాలెం మండలం ప్రకృతి వ్యవసాయ మనకు సంబంధించి రబీలో రైతులను మార్చటానికి ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ప్రాక్టీస్ ద్వారా ఎలా మార్చాలో యాక్షన్ ప్లాన్ తీసుకోవడం జరిగింది. ఉరివి యాప్‌లో గతంలో తప్పుగా నెంబర్లు పడిన పేర్లు నమోదైన వాటిని సవరించడానికి, తీసుకువెళ్లడానికి ఏవో కాశీ విశ్వనాథ్, భారతి తగు సలహాలు తెలియచేశారు. వేటపాలెం మండల ఎల్ టూలు ఎం.శ్రీనివాసరావు, వేటపాలెం, అక్కయ్యపాలెం యూనిట్ల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వివిఎ స్వాతి పాల్గొనడం జరిగింది.

## నేడే వైఎస్‌ఆర్సిపి కార్యకర్తల సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివసదనలో శనివారం వైఎస్ ఆర్సిపి కార్యకర్తలతో స్థానిక మార్కెట్ యార్డ్ నుండి భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి నటరాజ్ సెంట ర్లోని దివంతంగా మాజీ ముఖ్యమం త్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంచన విగ్రహానికి పూలమాల వేసి జరు గుతుంది పెద్ద దోర్నాలమండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం వైఎస్ఆ ర్సిపి ఇన్చార్జ్, జడ్పిటిసి, ఎంపిటిసి చంద్రశేఖర్, ఎంపీపీ, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు, వైఎస్ ఆర్సిపి అభి మానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వైసీపీలో మొదట ఓడిపోయేది కనిగిరి

- స్వార్థపరుల మాటలు విని బాలినేని సీటు మార్చారు
- మరోసారి బుర్రాకు సీటు ఇస్తే ఎమ్మెల్యేగా గెలిపిస్తాం
- లేదంటే 175 స్థానాల్లో మొదట కనిగిరి వైసీపీ సీటు ఓడిపోతుంది
- బుర్రాకు సీటు దక్కకపోవడంతో బాలినేనిపై మండిపడ్డ వైసిపి మండల అధ్యక్షులు
- మీడియా సమావేశంలో గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి కనిగిరి ఎమ్మెల్యే సీటు కచ్చితంగా ఓడిపోతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో వైకాపా కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కనిగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరో మారు బుర్రా మధుసూదన్ యాదవ్ కు సీటు ఇస్తే అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు. అలా కాకుండా దద్దాల నారాయణ కే కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే సీటు ఇస్తే 175 సీట్లలో మొదట ఓడిపోయే ఎమ్మెల్యే సీటు కనిగిరి అని ఆయన అన్నారు. 2014 సంవత్సరంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డికి సీట్ ఇవ్వకుండా స్వార్థపరుల మాటలు విని సీటు లేకుండా చేయడంలో జగన్ దగ్గరకు తీసుకెళ్లడంతో అప్పుడు ఓడిపోవడం జరిగిందన్నారు. నేడు మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డి స్వార్థపరుల మాటలు విని బుర్రా మధుసూదన్ యాదవ్ కు సీట్ లేకుండా చేశారన్నారు. ఆయన వెంట ఉండే వాళ్లు బాలినేని శ్రీనివాస్ రెడ్డికి చెప్పి బాలినేని జగన్మోహన్ రెడ్డికి సిఫారసు చేయడంతో సీటు లేకుండా పోయిందన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ ను సీఎం క్యాంప్ కార్యాలయం కు పిలిపించి సీట్ ఇవ్వడం లేదని చెప్పారని 2014 నుంచి కార్యకర్తగా పనిచేసి పార్టీని ముందుకు తీసుకు వచ్చారన్నారు. మచ్చలేని నాయకుడిగా ఉన్న బుర్రాను స్వార్థపరుల మాటలు విని అన్యాయం చేశారన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఎమ్మెల్యే సీటు ఇవ్వక పోవడంపై ఎంపీపీ, ఎంపిటీసీలు, సర్పంచులు పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అక్కయ్యపాలెంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెం సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 408 ఓపీలు రాగా వీరందరికీ చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగినది. నలుగురు డాక్టర్లు పాల్గొనడం జరిగినది. వారు ఒకరు కంటి డాక్టర్, రెండు ఆర్థోపెడిషన్, మూడు గైనకాలజిస్ట్, నాలుగు జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు. గ్రామస్తులకు ఓపి ఇచ్చి ఫ్రీగా చికిత్స అందించడం జరిగినది. అదేవిధంగా కులగణన సర్వే కూడా మొదలుపెట్టడం జరిగినది. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి వాలంటీర్, సచివాలయ సిబ్బంది సర్వేలో ఉన్న ప్రతి పాయింట్లు గ్రామస్తులకు వివరించి వారి వేలు ముద్ర స్వీకరించి సర్వే చేయడం జరుగుతున్నది. అదేవిధంగా సామాజిక సమత సంకల్పం విజయవాడలోనీ స్వరాజ్ మైదానంలో జరిగే కార్యక్రమంకు సంబంధించిన బస్సు, ఆసక్తి గల ప్రజలు అందరిని విజయవాడ తరలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం పంచాయతీ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, పందిళ్ళపల్లి ప్రాథమిక చికిత్స క్రేంద్రం డాక్టర్, వారి సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ పూర్ణ కుమారి, ఏఎన్ఎంలు, ఎంఎల్ఎహెచ్పిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు ఆశ్రమానికి ఫ్యాన్లు బహుకరణ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామానికి చెందిన డోలా కోటిలింగం కుమార్తె డోలా శ్రీలేఖ ఒంగోలులోని బొమ్మరిల్లు పిల్లల ఆశ్రమానికి పది సీలింగ్ ఫ్యాన్ లను శుక్రవారం బహుకరించారు. శ్రీలేఖ హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఆమె ఉద్యోగం లభించిన తర్వాత పేదలకు ఏదో ఒక విధంగా సహకరిం చాలని తాపత్రయంతో బొమ్మరిల్లు పిల్ల ల ఆశ్రమానికి 30 వేల రూపాయలు విలువ చేసి 10 సీలింగ్ ఫ్యాన్ లను శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమ ంలో శ్రీలేఖ తల్లిదండ్రులు డోలా కోటిలింగం, రమాదేవి ఆమె సోదరి నిఖిత, విలేఖరి కెవికె ప్రసాద్, బొమ్మరిల్లు ఆశ్రమం నిర్వాహకులు పి.రాజ్యలక్ష్మి, ఎస్ఎండి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సన్నద్ధం కావాలి: ముత్తుముల



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రంగాపురం గ్రామంలో 1వ క్లస్టర్‌లోని రంగాపురం, వెలగలపాయ, గన్నేపల్లె, బొమ్మిలింగం గ్రామాలకు చెందిన యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ ముఖ్య నాయకులతో మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సన్నద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లోని ప్రతీ బూత్‌లో సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ గెలుపులో బూత్ ఇంచార్జ్‌లదే కీలక బాధ్యత అని, అర్హులైన ప్రతీ కుటుంబానికి టీడీపీ జనసేన పార్టీలు కలిసి అందించే సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ బూత్‌లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పట్టుదలతో పనిచేయాలని, రాష్ట్రంలో జగన్ రెడ్డి పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల ప్రభుత్వం ఏర్పడటం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర



తర్లుపాడు, మేజర్‌న్యూస్: 2004 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ పటంలో చూపాలన్నదే ప్రధానమంత్రి ఆకాంక్ష అని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఎంపీడీవో ఎస్.నరసింహులు అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి మాట్లాడుతూ భార తీయుల వారసత్వ, సంస్కృతి సాంప్రదాయాలను మరియు భారత దేశ ఔన్నత్యాన్ని, విలువల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం ఎంపీడీవో ఎస్ నరసింహులు మా ట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సం క్షేమ పథకాలైన జల జీవన్ మిషన్, పిఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్, పీఎం జన్మన్, సురక్ష బీమా పథకం, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు తదితర పథకాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ప్రతినిధి పివి కృష్ణా రావు బిజెపి ప్రభుత్వం దేశమంతట ప్రజాప్ర యోజ నాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిం డర్లను, స్టవ్ లను, ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పం చ్ వివరాలు, పంచాయతీ కార్యదర్శి వి అచ్యుతరావు, కాలంగి శ్రీనివాసులు, సంబంధిత అధికా రు లు, బిజెపి నాయ కులు గాయం లక్ష్మిరెడ్డి, నాగరాజు, జవ్వా జి కొండ లరావు, కరీం భాష, జనార్ధన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**పందువ, నాగులవరం సచివాలయ పరిధిలో....**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పందువ నాగులవరం సచివాలయ పరిధిలోని పందువ నాగులవరం, జాల్లపాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించారు. రైతులు పంట పొలాలకు మందులు ఎలా స్ప్రే చేయాలో, డ్రోన్ ద్వారా రైతులకు డెమో చూపించడం జరిగింది. అనంతరం మోడీ సంక్షేమ పథకాల క్యాలెండర్స్‌ని ఎంపీడీవో అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి వైసీపి ఇంచార్జిగా ఎమ్మెల్యే బుర్రాను ప్రకటించాలి



## అధిష్ఠానం పునఃపరిశీలన చేయాలి
## లేదంటే మూకుమ్మడి రాజీనామాలు
## మీడియా సమావేశంలో ఎంపిపి, జడ్పీటిసి, ప్రజాప్రతినిధులు, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ఇంచార్జిగా ప్రస్తుత శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు ప్రకటించాలని లేనిపక్షంలో మూకుమ్మడిగా పదవులకు రాజీనామా చేస్తామని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల వైసీపి కార్యాలయంలో మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకుల సమక్షంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గతరాత్రి నియోజకవర్గ ఇంచార్జిగా ప్రస్తుత శాసనసభ్యులు బుర్రాను కాదని మరొకవ్యక్తిని అధిష్ఠానం ప్రకటించారని అధిష్ఠానం పునఃపరిశీలన చేసి ఎమ్మెల్యే బుర్రాను ఇంచార్జిగా ప్రకటించాలని 2014వ సంవత్సరం ఎన్నికల్లో స్వల్పతేడాతో ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గంలో వైసీపి అభివృద్ధికి నిరంతరం కృషిచేసి 2019ఎన్నికల్లో సుమారు నలభైవేలకు పైగా మెజారిటీ సాధించి నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ నామినేటెడ్ పదవుల్లో అన్నివర్గాల వారికి న్యాయం చేశారని నియోజకవర్గంలో ఎంపిపి జడ్పీటిసి యంపిటిసి సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేసి సమన్వయంతో నియోజకవర్గంలో వైసీపిని తిరుగులేనిశక్తిగా తీర్చిదిద్ది ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను కాదని ఇంచార్జిగా కొత్తవ్యక్తిని నియించడంపై అధిష్ఠానం పెద్దలు పునఃపరిశీలన చేసుకుని రాబోవు ఎన్నికల్లో కనిగిరి గడ్డమీద వైసీపి జెండా ఎగరాలంటే బుర్రా మధుసూదన్ యాదవ్ ను ప్రకటించాలని లేనిపక్షంలో మండలంలోని ఎంపిపి, జడ్పీటిసి, యంపిటిసిలు, సర్పంచులు, నామినేటెడ్ పదవులు ఉన్న తామందరం మూకుమ్మడిగా పదవులకు రాజీనామా చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధిష్ఠానం పెద్దలు పరిశీలించి ఎమ్మెల్యే బుర్రాను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈసమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్, యంపిటిసిలు, సర్పంచులు, నామినేటెడ్ పదవులు ఉన్నవారు, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2 నుండి కందులు కొనుగోలు ప్రారంభం



## బహిరంగ మార్కెట్లో ధరలకే రైతుల వద్ద కందులు కొనుగోలు
## జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పండుతున్న కందులను పూర్తి స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగమే కొనుగోలు చేస్తుందని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు స్పష్టం చేశారు. వచ్చే నెల 2వ వారం నుంచి సేకరణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ప్రకాశం భవనంలో జరిగిన సమావేశంలో కందులు, ధాన్యం సేకరణ, గత నెలలో తుఫాను వలన పంటలు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో ఉన్న ధరలకే రైతుల వద్ద నుంచే కందులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. అదే విధంగా ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర (ఎం.ఎస్.పి.)కు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ విషయాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఆళ్ల రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు స్పందిస్తూ ఈ దిశగా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే కంపెనీల నుంచి తెప్పించి రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేస్తామని చెప్పారు. మిచౌంగ్ తుఫాను నష్ట పరిహారాన్ని రైతులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆళ్ల రవీంద్రా రెడ్డి కోరగా, నష్ట పోయిన 8 రకాల పంటల వివరాలను సేకరించి రూ.2.82కోట్ల ఇన్పుట్ సబ్సిడీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని శ్రీనివాసరావు తెలిపారు. ఆర్.బి.కె. ల ద్వారా రిజిస్టర్ చేసుకున్న రైతులకు ఏ.పి.ఎం.ఐ.పి. ద్వారా డ్రిప్ పరికరాలు సరఫరా చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, మత్స్యశాఖ జె.డి. చంద్ర శేఖర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీ రాణి, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మా రెడ్డి, ఎం.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ఆత్మ పి.డి. అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత పథకాలు రద్దు చేసిన సియంకి బుద్ధి చెప్పాలి: ముత్తుముల





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళిత సోదరులపై దాడులు చేయటం తప్ప వారికి సంక్షేమం అందించాడా అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ పాలకులను ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అర్ధవీడు మండలం, రంగాపురం గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి గారు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో చంద్రబాబు నాయుడు దళిత సోదరుల అభ్యున్నతి కోసం 27 సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేసి ఎస్సి సోదరులకు వెన్నుపోటు పొడిచింది జగన్ రెడ్డి కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో దళిత విద్యార్థులు ఉన్నత విద్యనభ్యశించాలనే ఉద్దేశంతో యేటా 15లక్షలు సహాయం అందించే అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసింది ఎవరో ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో ఒక్క ఎస్సి సోదరునికి అయిన ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా సబ్సిడీ ఋణం అందించలేదని, రాష్ట్రంలో నాడు తెలుగుదేశం హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేయటమే పనిగా పెట్టుకున్న రద్దుల ముఖ్యమంత్రికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్ర అభివృద్ధి, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించే చంద్రబాబుకి మద్దతుగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, మండల నాయకులు బియ్యాల నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి రంగారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు బండ్లమూడి గంగయ్య, గంగుల పోలురాజు, పెద్ద పాలరాజు, లాకా నాగయ్య, షేక్ బాషా, గిలిగిత్తల చిన్ని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ బూత్‌లో సమర్థవంతంగా పని చేయాలి: ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సన్నద్ధం కావాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్ధవీడు మండలం, రంగాపురం గ్రామంలో 1వ క్లస్టర్‌లోని రంగాపురం, వెలగలపాయ, గన్నేపల్లె, బొమ్మిలింగం గ్రామాలకు చెందిన యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ ముఖ్య నాయకులతో మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతీ బూత్‌లో సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ గెలుపులో బూత్ ఇంచార్జ్‌లదే కీలక బాధ్యత అని, అర్హులైన ప్రతీ కుటుంబానికి టీడీపీ జనసేన పార్టీలు కలిసి అందించే సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ బూత్‌లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పట్టుదలతో పనిచేయాలని, రాష్ట్రంలో జగన్ రెడ్డి పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల ప్రభుత్వం ఏర్పడటం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం జేసీ ఛాంబర్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. నగరంలో తిరుగుతున్న ఆటో, రిక్షాలకు సంబంధించి ప్రయాణికులను ఎక్కించుకొనే పాయింట్స్‌ను మరికొన్ని ఒంగోలు నగరంలో నందు ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో తిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయము కలిగిస్తున్న ఆవులను, పశువులను నగరం వెలుపలకు తరలించవల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వీధి బండ్ల నియంత్రణకు, రోడ్ ఆక్రమణలకు తగు కార్యాచరణను తయారు చేయమని ఫుడ్ కోర్ట్ నిర్మాణ దశగా ప్రణాళికలు త్వరిత గతిన తయారు చేయమని ఆదేశించారు. మంచు కారణముగా ఎటువంటి వాహన ప్రమాదములు జనవరి మాసము నుండి మార్చ్ మాసము జరగకుండ నేషనల్ హైవేస్ నందు తగు జాగ్రత్తలను తీసుకోమని, ప్రమాద సూచికలను, సర్వీస్ రోడ్స్ నందు స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయవలసినదిగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, నగర డిఎస్పీ నారాయణరెడ్డి, మునిసిపల్, ఆర్‌అండ్‌బి అధికారులు, మెడికల్, జీజీహెచ్ అధికారులు, నేషనల్ హైవేస్, ఆర్టీసీ అధికారులు, డిప్యూటీ డైరెక్టర్ అనిమాల్ హుస్బన్దరి, 108 అధికారులు, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజషన్స్, మోటార్ వాహన తనిఖీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితిలో క్యాన్సర్‌పై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలో త్రోవగుంట సమీపంలో గల కాకతీయ సేవ సమితిలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ మెడికల్ సూపరిండెంట్ డా. డి.లక్ష్మీ నరసింహా పాల్గొని క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. అనుమానాలను నివృత్తి చేసి, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు పాటుగా ఉచిత బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవ సమితి ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు, మనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




HAPPY
BIRTHDAY
DJ ANNA
శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు
మాజీ శాసనసభ్యులు, ఒంగోలు
కూనంనేని రమేష్‌బాబు
కొండేపి
పోకూరి శ్రీనివాసరావు
సతుకుపాడు


జన్మదిన శుభాకాంక్షలు
ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యకృషీవలుడు, మా యువ శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
Happy Birthday
గుమ్మళ్ళ సుబ్బారావు
టిడిపి నాయకులు

## వివాహ వేడుకలలో జనసేన సమన్వయ కర్త నామన



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ అరిఫ్ వివాహ వేడుకలలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త నామన ఆదినారాయణ నాయకులతో కలిసి పాల్గొని షేక్ అరిఫ్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అరమళ్ల సుజిత్ కుమార్ ,జిడుగు రాజేష్ ,జిడుగు విజయ మాధురి ,శ్యాంకుమార్ ,ఇమ్మిడిశెట్టి మురళీకృష్ణ ,కేశవపురి కాలనీ జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పాదయాత్రలో సర్పంచ్ పందిళ్ళ బృందం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్ల నాగమణి ఎల్లయ్య అధ్వర్యంలో గురువారం మండలం నుండి తిరుమలకు పాదయాత్ర ప్రారంభించిన గోవిందా భక్తబృందం మొదటిరోజు నలభై కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా భక్తబృందం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాదయాత్ర ద్వారా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంప్రదాయంగా పదకొండవసారి పాదయాత్ర చేపట్టినట్లు గోవింద భక్తులు తెలిపారు. పాదయాత్ర చేపట్టినవారిలో నాగమణి ఎల్లయ్య, చీపి శ్రీను, నేలటూరి రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటి, సుబ్బారెడ్డి, వెంకటకొండయ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కులగుణన సర్వే నిర్వహించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కులగణన నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని యంపిడిఓ రామచంద్రరావు అన్నారు. శుక్రవారం కోవిలంపాడు సచివాలయం పరిధిలో కులగణన నమోదును స్థానిక సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, ఎపియం విద్యాసాగర్ యంపిడిఓ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలలో కులగణన ప్రక్రియ నమోదులో అవకతవకలు లేకుండా భాద్యతగా సమన్వయంతో నిర్వహించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సర్వే నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ జండా ఊపి బస్సులు ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆధ్వర్యంలో విజయవాడ బయలుదేరిన కౌన్సిలర్ లొక్కు రమేష్, క్రిస్టియన్ మైనార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోన రంజిత్ కుమార్, మహిళా నాయకురాలు బెల్లం రమాదేవి మొదట ముఖ్యమైన వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం చరిత్రలో నిలిచిపోతుంది: కోన





బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికంగా ఉండే విధంగా జరిగే విగ్రహావిష్కరణకు మద్దతుగా బాపట్ల నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించిన బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి మాట్లాడుతూ అంబరాన్ని తాకేలా విజయవాడలో ఏర్పాటు చేసుకుంటున్న రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోవటమే కాకుండా శతాబ్దాల పాటు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ (సామాజిక న్యాయ మహా శిల్పం) అని అభివర్ణించారు.మన సమాజ గతిని సమతా భావాల వైపు మరల్చటానికి, సంఘ సంస్కరణలకు, పెత్తందారీ భావాలపై తిరుగుబాటుకు, రాజ్యాధికారంలో పేదల స్థానాన్ని సుస్థిరం చేసేందుకు ఆ మహా శిల్పం నిరంతరం స్ఫూర్తినిస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. అనంతరం బాపట్ల నియోజకవర్గం నుండి కోన రఘుపతి తో పాటు వేల సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహాఘట్టాన్ని వీక్షించేందుకు తరలివెళ్లారు.

# దళితుల పై దమనకాండను ఆపండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దళితుల పై జరుగుతున్న అరాచకాలు అకృత్యాలను నివారించాలని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని పెదలంక గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల పై జరుగుతున్న దమనకాండ ఆపాలని డిమాండ్ చేశారు.కోడి కత్తి శ్రీను కు న్యాయం చేయాలి అంటూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం లోని పెదలంక గ్రామంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో విశాఖలో డాక్టర్ ను చిత్ర హింసలు పెట్టిన దగ్గర నుంచి 300 మంది దళితుల పై విచక్షణా రహితంగా దాడులు జరిపిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలు మరువ లేదన్నారు తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లి కార్జునరావు,వాకా శేషు బాబు,చిన్నబాబు,యడ్ల జయశీల రావు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు అభిమానులు పెదలంక గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధుడు నాగూర్‌రావు మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మనిషి పుట్టుకతో పేద మధ్యతరగతి కుటుంబాల్లో జన్మించిన ఎదుటి వారి ఇబ్బందులు సమస్యలు ఆకలి బాధలు తెలుసుకొని అలాంటి బాధితులకు సహాయం చేసే మహోన్నతమైన వ్యక్తిత్వం గల మహా మనిషి శతాధిక వృద్ధుడు సరిదే నాగూర్ రావు(95) శుక్రవారం ఉదయం మృతి చెందారు. నాగూర్ రావు 50 సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నుండి త్రిపురాంతకం వచ్చి ఇక్కడే జీవనం సాగించారు. పేద కుటుంబంలో జన్మించిన నాగూర్ రావు చిన్న సైకిల్ షాపు, టీ, కాఫీ స్టాల్ పెట్టుకుని జీవనం సాగిస్తూ ఎవరైనా పేదవారు తన దగ్గరికి వచ్చి ఏదైనా ఆశిస్తే తనకు ఉన్నంతలో సహాయం అందించేటువంటి మంచి వ్యక్తిగా పేరు సంపాదించారు. ఎవరి పట్ల ద్వేష భావంలేకుండా భక్తి భావంతో మానవతా భావంతో సహకరించేటువంటి గొప్ప వ్యక్తి ఆధ్యాత్మిక భక్తిపరుడు. నాగూర్ రావు అకాల మృతి పట్ల మండలంలోని పలు గ్రామాల వారు వచ్చి ఘనంగా నివాళులర్పించారు నాగూర్ రావు కుమారుడు సాక్షి దిన పత్రిక విలేకరి సరిదే సూర్యనారాయణ బాబు.ఆయన వ్యక్తిత్వాన్ని కూడా కొనియాడారు. విషయం తెలిసిన వెంటనే కోట్ల సుబ్బా రెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా డిప్యూటీ వైద్యాధికారి ఎం శ్రీనివాస్ డాక్టర్ ఎం శ్రీనివాసరావుమండల పార్టీ అధ్యక్షుడు పోలిరెడ్డి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి సభ్యులు రాష్ట్ర సిపిఐ రైతు సంఘం నాయకులు కేవి ప్రసాద్, జిల్లా నాయకులు, విలేఖరి నూరుద్దీన్ పఠాన్, అయూబ్ ఖాన్, డి.శ్రీనివాస్ బాణాల రామయ్య మిరియంపల్లి ఎంపీటీసీ సభ్యులు ఎస్ సుబ్బారావు మండలంలోని ప్రముఖులంతా వచ్చి ఆ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయ నాయకులతో పాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటయ్య, సహచర పాత్రికేయులు శేషు శ్రీనివాసరావు, కాసిం బాషా, లక్ష్మణరావు చౌదరి, రోసి రెడ్డి ఉదయ్ శ్రీనివాస్, మనీ, బాలు, రాజారామయ్య, ధనుంజయ రావు, ముసలయ్య, రామయ్య, వీర నారాయణ, పిచ్చయ్య, మరికొందరు వచ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## హామీ కాదు జీవోలు ఇవ్వాలి




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తహసిల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె శుక్రవారం నాటికి 39 వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరం వద్ద నుండి ర్యాలీగా వెళ్లి పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసనను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భట్టిప్రోలు మండల నాయకులు రమాదేవి సూర్యలక్ష్మి గృహలక్ష్మి మాట్లాడుతూ 39 రోజుల నుండి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకుండా షోకాజ్ నోటీసులు ఇచ్చి ఉద్యోగాల నుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తుంది ఇటువంటి బెదిరింపులకు అంగన్వాడీల భయపడరన్నారు. మూడు రోజుల నుండి విజయవాడలో రాష్ట్ర నాయకులు నిరవధిక నిరాహారదీక్షలు చేస్తుంటే పట్టీ పట్టనట్లు వివరించడం సరైనది కాదని,వెంటనే చర్చించి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు ఇచ్చిన హామీల జీవో లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈరోజు విజయవాడలో 400 కోట్ల రూపాయలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని శృతి వనాన్ని ఏర్పాటు సామాజిక న్యాయ శిల్పం వంటిదని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 39 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ,ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీల సమస్యలు పరిష్కరించి ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారన్నారు.నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర నాయకులఆరోగ్యాలు క్షీణిస్తున్నాయి,అయినా మా సమస్యలు విని పరిశీలిస్తామని శాంతియుతంగానే సమ్మెను కొనసాగిస్తున్నామన్నారు.మా ఓపిక,సహనం నశిస్తే అంగన్వాడీలందరూ చలో విజయవాడకు రావాల్సి వస్తుందని, అంతవరకు తీసుకురాకుండా వెంటనే సమస్యలు పరిష్కారం కోసం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు రత్నకుమారి,చల్లమ్మ,వాణి,రజిత తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెం లోని 5 వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో హైదరా బాద్ వలి ,హైదరాబాద్ ఈసుబు ,షేక్ ఇబ్రహీం ,షేక్ హబీబ్ ,షేక్ జిలాని ,షేక్ బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు నీటిని తప్పక అందించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రబీలో మొక్కజొన్న మండలంలో 850 ఎకరాలల్లో వేయడం జరిగిందని, పంట సాగులో సులభతరం, దిగు బడులు 90 శాతం ఆశా జనకంగా, పంట ఉత్పత్తుల అమ్మకాలకు ఇబ్బంది తీరు నందున రైతులు వరి, పొగాకు పంటలకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారని మండల ఏఓ బి.ప్రసాదరావు తెలిపారు. తాళ్ళూరు క్షేత్ర పర్యటనలో భాగంగా మొక్కజొన్న పూతకు ముందు, పూత దశలో, గింజపాలు దశలో బాగా నీరు పెట్టడం అవసరమని, సాధారణంగా పంట కాలంలో, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న సమయంలో 8-10 తడులు. అవసరం, నీరు, బలం ఎక్కవగా అవసరమైనందున మొక్కజొన్న ఏనుగు పంట అంటారన్నారు. ముఖ్యంగా విత్తటప్పుడు, విత్తిన 30-35 రోజులకు, పూత దశలో, పూత వచ్చిన 15 రోజులకు, గింజపాలు పోసుకునే దశలో నీటి తడులు తప్పక ఇవ్వాలని తెలిపారు.

## రైల్వే ఉన్నతాధికారులను కలసిన బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు శుక్రవారం గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణానికి వచ్చిన రైల్వే ఎస్‌డి జిఎంఎస్‌సిఆర్‌ని కలిసి తెనాలి నుండి మార్కాపురం వరకు కొనసాగుతున్న డెమో ట్రైన్, కర్నూల్ నుండి నంద్యాల



వరకు కొనసాగుతున్న డెమో ట్రైన్, కడప నుండి నంద్యాల వరకు కొనసాగుతున్న డెమో ట్రైన్‌లను గిద్దలూరు వరకు పొడిగించాలని, అంతే కాకుండా ఈ ప్రాంతం ద్వారా వెళుతున్న గరీబ్ రథ ట్రైన్‌ను గిద్దలూరు నిలుపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, నియోజక వర్గ మీడియా ఇంఛార్జి పోతులూరి పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి రక్ష

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి పంచాయతీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిం



దని వాటిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ప్రతిష్టాత్మకమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుకుమార్, పి.హెచ్.సి డాక్టర్స్, ఏఎన్ఎమ్స్, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 1వ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని ఒకటో వార్డు నందు జరగనున్నట్లు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరవుతున్నారని కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## విజయవాడకు భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి చీమకుర్తి నుండి భారీగా వైఎస్సార్‌పార్టీ శ్రేణులు బస్సులు, కారులల్లో తరలివెళ్లారు. స్థానిక బూచేపల్లి కళ్యాణ మండపం నుంచి విజయవాడలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బయలుదేరుతున్న బస్సులను ఎంపిపి యద్దనపూడి



శ్రీనివాసరావు ప్రారంబించారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్చను, ప్రత్యేకించి బలహీనవర్గాలకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి జీవితంలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కుల గణన సర్వే ప్రశాంతంగా ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 19 నుంచి 28వ తేది వరకు పది రోజుల పాటు కుల గణన సర్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన కులగణన సర్వేలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో కుల గణన సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వై.రామకృష్ణయ్య మాట్లడుతూ సామాజిక ఆర్థిక విద్యజీవనోపాధి జనాభా అంశాలకు లిసంబంధించిన సమగ్ర కుల ఆధారిత సమాచార సేకరణకు, వార్డు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్స్ ప్రతి ఒక్కరి నివాస గృహాన్ని చక్కని చెరగని చిరునవ్వుతో సందర్శించి కుల గణనకు సంబంధించి సమాచారం సేకరిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో లేని ప్రజల వివరాలను 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ



వరకు ఐదురోజులపాటు తమ పరిధిలోని వార్డులి లిసచివాలయంలో నమోదులి లిచేసుకోగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల గణన సర్వే, నోడల్ అధికారులు టపావలి, ఆశిష్ కుమార్. ఈసామియా వినయ్ కుమార్ తదితరులు పాల్గొని పర్యవేక్షిస్తున్నారు.

## దేవాలయాల శుభ్రతలో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు గిద్దలూరు పట్టణంలో ఉన్న రామాలయంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి



నరాల శ్రీనివాస రెడ్డి, కేతిగుంట్ల సుబ్బా రాయుడు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, జిల్లా ప్రచార కన్వీనర్ ఆర్.కాసులు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, గిద్దలూరు పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్ పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయ ప్రారంభం రోజు 22న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

### - బిజెపి నాయకులు డిమాండ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 22వ తేదీ అయోధ్య రామాలయ ప్రారంభం సందర్భంగా హిందువుల అతి పెద్ద పండుగ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ స్థానిక మండల



ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఆఫీస్ నందు భాస్కర్‌కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, మీడియా ఇంఛార్జి పోతులూరి పాల్గొన్నారు.

## 39వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి పూలమాలవేసి నివాళులర్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవి ష్కరించడం సంతోషకరమని అయితే రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అదే రాజ్యాంగంలో గిరిజనులు, దళితులు, మైనార్టీలు వెనుకబడ్డ వర్గాల గురించి వివరించారని అటువంటి పేద ప్రజానీకానికి సేవ



చేస్తున్న అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రాణాంతకమైన పేపర్ టీ గ్లాస్‌లను బ్యాన్ చేయాలి

### - కమీషనర్‌కి వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శుక్రవారం గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ వై.రామ కృష్ణయ్యకి పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న హెూటల్స్,టీ షాప్స్‌లో పేపర్ గ్లాస్ వాడుతున్నారు. వాటిలో వేడి టీ యువ్వడం వల్ల వాటి అడుగు బాగంలో



కెమికల్ విషపూరిత రసాయనాలు ఉండడం వల్ల వారు ఇచ్చే టీలో కలిసి ప్రజలు ఆరోగ్యం దెబ్బతింటుంది. వెంటనే సంభందిత షాప్‌లకు వాటి వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి. నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగనూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, నియోజక వర్గ మీడియా కన్వీనర్ పోతులూరి, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదు

### - 39వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

అద్దంకి, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని యూనియన్ నాయకులు అన్నారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 39వ రోజుకు చేరింది. శుక్రవారం జరిగిన సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సమతా సంకల్ప సభ పేరుతో ప్రజలను మోసం చేస్తుందని, అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించినంతమాత్రన సామాజిక న్యాయం జరగదని అన్నారు. ఈ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల మొండిగా వ్యవహరిస్తూ మరొక పక్క



సామాజిక సభలు సరిపడం విడ్డూరంగా ఉందన్నారు. గత 39 రోజుల నుంచి అంగన్వాడీలను ఈ రాష్ట్రంలో ఏ రకంగా వీధులపాలు చేశారో అర్థం అవుతుందని, తమ సమస్యలు పరిష్కరించడమే సామాజిక న్యాయంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దానికోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈనెల 20వ తేదీ శనివారం అంగన్వాడీలకు మద్దతుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరగనున్న రాస్తారోకో కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతిరెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శారద, రామమ్మ, పార్వతి, మనోలత, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలకు ప్రోత్సాహకాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ అధికారిక యాప్ మన టీడీపీ ద్వారా సోషల్ మీడియాలో పార్టీకి సంబంధించిన సమాచారాన్ని విస్తృత ప్రచారం చేసి, టాస్క్ లు పూర్తి చేసిన కార్యకర్తలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రోత్సాహకాలు అందజేశారు. మన టిడిపి యాప్ వినియోగించి లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు పాయింట్లు పొందిన 11 మంది కార్యకర్తలకు సైకిల్ నమూనా బహుమతులను ఆయన అందజేశారు. 30 వేల నుంచి 90 వేల వరకు పాయింట్లు పొందిన పదిమంది కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జెండా నమూనా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ ఆదేశాలను



పాటిస్తూ, నేటి ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని కోరారు. అదే విధంగా మన టీడీపీ యాప్ ను ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పక వినియోగించేలా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని



నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు పట్టణ ఐటిడిపి అధ్యక్షుడు వలేటి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, మోతుకూరి పర్వతాలు, 4వ వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్, పోలుబోయిన వెంకట శివకృష్ణ, నాదెండ్ల మధు, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ముళ్ళపాటి మహేష్, దివి హరిబాబు, భవనాసి వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, మాదాల గురుబ్రహ్మం, కాకర్లపూడి నాగరాజు, అల్లం మధు చౌదరి, హారిక, చల్లా మహేష్, కల్లూరి శైలజ, ముప్పరాజు మాధవ లకు ఆయన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకృష్ణ, గుమ్మా శివ, మణికే మాల్యాద్రి ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్‌రెడ్డి

**- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదు**

**- దళిత సంక్షేమ పథకాలు రద్దు, ఎస్సీ సబ్ నిధులు పక్కదారి**

**- జగన్ పాలనలో పెరిగిపోయిన దళితులపై దాడులు, హత్యలు**

**- దళిత జాతికి జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి**

**- కొండేపి శాసన సభ్యులు డా. డోల బాల వీరాంజనేయ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేని వ్యక్తి జగన్‌రెడ్డి అని కొండేపి శాసన సభ్యులు డా. డోల బాలవీరాంజనేయస్వామి విమర్శించారు. విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, దళిత జాతిపై కపట ప్రేమ కురిపిస్తే మోసపోయేందుకు ఎవ్వరూ లేరని శుక్రవారం మీడియా ద్వారా పేర్కొన్నారు. వైసీపీ పాలనలో 27 దళిత పథకాలను రద్దు చేసి, సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి, ఎస్సీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి ఇవ్వని జగన్ దళిత ద్రోహి అన్నారు. దళితులను నమ్మించి మోసం చేసిన జగన్‌రెడ్డి రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే



అర్హత లేదన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం దళిత జాతి మొత్తం చూసిందన్నారు. ఎన్నడూలేని విధంగా జగన్ పాలనలో దళితులపై దాడులు, హత్యలు విపరీతంగా జరిగాయన్నారు. దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చేయని నేరానికి కోడి కత్తి శ్రీను జైల్‌లో మగ్గిపోతున్నారని, జగన్ సాక్ష్యం చెబితే బయటకు వస్తారని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు హాయంలోనే అంబేద్కర్ 125 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేసినట్లు స్వామి తెలిపారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా దళిత జాతి నమ్మదు అని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి దళిత జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే స్వామి డిమాండ్ చేశారు.

# జగన్ పాలనలో దళితుల ప్రాణాలకు ముప్పు

**- విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేవు**

**- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన డాక్టర్ ఉగ్ర**

పామూరు, మేజర్‌న్యూస్: జగన్ పాలనలో దళితుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారన్నారు. రాష్ట్రంలో దళితులపై రోజుకో దాడి నిత్యకృత్యమైందన్నారు. అసాంఘిక శక్తులు, అధికారపార్టీ రౌడీ మూకలు దళితులపై దామన కాండ సాగిస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సిఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై హత్యాచారం చేసి హత్య చేస్తే నిందుతులను నేటి వరకు అరెస్టు చేయలేదన్నారు.దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని



నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో స్పష్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, గుంటుపల్లి దశరథ రాములు,యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), పందిడి హరీష్, డోలా శేషాద్రి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, గుత్తి మహేష్, గొల్ల వీరబాబు, తిరివీ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయం గా రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ వినికిడి యంత్రాల పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: వినికిడి సమస్య లేని కందుకూరు నియోజకవర్గం కోసం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ తలపెట్టినటువంటి బృహత్ కార్యక్రమం శుక్రవారం వలేటివారిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ కు 135 దరఖాస్తులు అందగా డిసెంబర్ 2న కందుకూరు తిరుమల కల్యాణ మండపం లో నిపుణుల చే



పరీక్షలు చేపట్టి వారి కి వున్నా వినికిడి లోపం శాతం మేరకు యంత్ర పరికరాన్ని సూచించడం జరిగింది. లింగసముద్రం , వోలేటివారిపాలెం కి సంబంధించిన 55 మందికి వోలేటివారిపాలెం లో పంపిణి చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు ఉన్నం నళిని దేవి మాట్లాడుతూ మంచి సంకల్పంతో ఈ కార్యక్రమానికి నాంది పలికామని అది పూర్తిగా నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం గా పూర్తి చెయ్యడానికి దాదాపు ఇరవై లక్షల వరకు వ్యయం ట్రస్ట్ ద్వారా చేయబడినది దీనికి సహకరించిన వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అతి తొందరలో రెండవ విడత ధరఖాస్తులు స్వీకరిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే అర్హత జగన్ రెడ్డికి లేదు: ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహవిష్కరణ చేసే అర్హత జగన్ రెడ్డికి లేదని దళితులు తన మేనమామ అని చెప్పుకుంటూ దళితులను మోసం చేశాడని తెలిపారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశాడని ఎద్దేవా చేశారు. దళిత బిడ్డలు విదేశాల్లో




విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేడ్కర్ పేరు తొలగించి జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేడ్కర్‌ను అవమాపరిచాడని ఆరోపించారు. వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి మోసం చేశాడు. ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ.లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు, 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారు, కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాసను, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంను అతి దారుణంగా హతమార్చారు, మాస్కు పెట్టుకోలేదని చీరాల థామస్ పేటకు చెందిన దళిత యువకుడు కిరణ్ ను, డాక్టర్ సుధాకర్ ను పోలీసులు కొట్టి చంపారన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**- టిడిపి దళిత నాయకులు**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితులను ఇంకా మభ్యపెట్టాలని చూస్తున్నాడని వారు మండిపడ్డారు దళితుల మేనమామ అని చెప్పుకుంటూ దళితులను అన్యాయం చేశారని, గత హయంలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని నాయకులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహిగా చెరగని ముద్ర



వేసుకున్నారన్నారు ఎస్సీ కార్పొరేషన్, అంబేద్కర్ విదేశీవిద్య వంటి మహా పథకాలను రద్దుచేసి దళితులను నట్టేట ముంచాడని తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం టిడిపి దళిత నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ పతాక యన్.టి.ఆర్ :దామచర్ల





ఒంగోలు, మేజర్న్యూస్ : యన్.టి.ఆర్ కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో శుక్రవారం వారం సాయంత్రం స్థానిక సి.వి.యన్ రీడింగ్ రూం ఆవరణలో యన్.టి.ఆర్ వర్ధంతి సంస్మరణ సభలో భాగంగా రెండో రోజు జరిగిన నాటకోత్సవ వేడుకల కార్యక్రమానికి తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు, నల్లూరి వెంకటేశ్వర్లులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు జాతికి ఘన కీర్తిని తెచ్చిన మహనీయుడు, తెలుగు భాష ప్రేమికులు, కారణజన్ముడు ఎన్టీఆర్ అని ఆయన సేవలు మరువలేనివని స్మరించుకు న్నారు. నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామా రావు ప్రపంచం గర్వించదగ్గ గొప్ప నటుడు, ప్రజానాయకుడని కొనియాడుతూ ఎన్టీఆర్ ఏరూపానికైనా అతికినట్లుగా సరిపోయే నిండైన విగ్రహం అని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయన పేదల పక్షాన నిలిచిన మహోన్నతవ్యక్తి అని, మహానటుడు అని, అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు సూదన గుంట వెంకటేశ్వర్లు, పి.డి.సి.సి బ్యాంకు మాజీచైర్మన్ ఈదర మోహన్, కళామిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ఆర్ల వెంకటరత్నం, కామరాజుగడ్డ కుసుమ కుమారి, రావుల పద్మజ, పసుపులేటి సునీత, యం.ప్రశాంతి, మారెళ్ళ సత్యనారాయణ, సూదన గుంట శేషయ్య, సిహెచ్ మల్లేశ్వరరావు, తేలపల్లి వెంకటేశ్వర్లు, సూదనగుంట సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొని నందమూరి తారక రామా రావును స్మరించుకుంటూ ప్రసంగించారు.

# పర్చూరు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన



**దళితులపై దమనకాండ తక్షణమే ఆపాలి**

**కోడి కత్తి శీనుకి న్యాయం చేయాలి**

**అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో దళితులను మభ్యపెట్టలేవు**

**ఎస్సీ సెల్ నేతలు సురేష్, అశోక్, ఇస్రాయిల్**

పర్చూరు, మేజర్న్యూస్: దళితులపై జగన్మోహన్ రెడ్డి ధమనకాండ ఆపాలని, కోడి కత్తి శీనుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పర్చూరు బొమ్మల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు ఆపాలని, దళితులకు రక్షణ కల్పించాలని, గత ప్రభుత్వ హయాంలో దళితులు పథకాలన్నీ పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేతపూడి సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తమ్ములూరి అశోక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి ఇస్రాయిల్లు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో దళితులుపై 6వేలకు పైగా దాడులు జరిగాయని, 188 మంది దళితుల్ని హత్య చేశారన్నారు. దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్రెడ్డి పాలనలో వారానికి నలుగురు దళితులు హత్యలకు, ఆరుగురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని ప్రశ్నించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారని, దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్ల పాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్రెడ్డి విదేశీ విద్యగా మార్చి అవమాపరిచారని మండిపడ్డారు.

రాష్ట్రంలో దళి తులపై రోజుకో దాడి నిత్యకృత్యమైందని, అసాంఘిక శక్తులు, అధికారపార్టీ రౌడీ మూకలు దళితులపై దమనకాండ సాగిస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2020 డిసెంబర్లో సిఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై హత్యా చారం చేసి హత్య చేస్తే నిందుతులను నేటి వరకు అరెస్టు చేయలేదన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో స్పష్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెంపూడి డేవిడ్, పల్లపాటి స్టేటస్, కుందా వంశీ,సాంబయ్యా, శ్రీహరి, చిట్టినేని రామకృష్ణ,కొనగంటి శివ, కొల్లా చంద్రం, షేక్ గౌస్, షేక్ మాబ్ భాషా, తరిదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ను దళితులు నమ్మరు

**దళిత జాతిని తొక్కిసి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం**

**పెట్టడం మనువాద పాలనకు నిదర్శనం**

**ఆపివేసిన దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని నిరసన**

**ఒంగోలులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్**



ఒంగోలు, మేజర్న్యూస్: నమ్మి ఓట్లేసిన దళితులను 125 అడుగుల లోతుకి తొక్కి అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ చేయడం జగన్ మనువాద పాలనకు నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఎద్దేవా చేశారు శుక్రవారం ఒంగోలు హెచ్ సిఎం కాలేజీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్ పాలనలో దళితులు, అంబేద్కర్ చట్టాలకు తూట్లు పై ప్లకార్డులతో దళితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ చట్టాలు అమలు చేయకుండా అంబేద్కర్ విగ్రహాలకు దండాలు పెట్టి దండలు వేసినంతమాత్రాన దళితులకు ఒరిగేదేమీ లేదన్నారు. నాలుగు సంవత్సరముల తొమ్మిది నెలల కాలంలో జగన్ దళితులకు చేసిన ద్రోహం పూర్వపు ముఖ్యమంత్రిలు ఎవరు చేయలేదన్నారు. ప్రపంచ విజ్ఞానవంతుడు అంబేద్కర్ పేరుతో అమలవుతున్న విదేశీవిద్యకు అంబేద్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీ విద్యగా మార్చుకున్న అంబేద్కర్ వ్యతిరేకి అజ్ఞాని జగన్ అన్నారు. నా ఎస్సీ ఎస్టీ బీసీల అంటూ దళిత మంత్రులు, ఎమ్మెల్యేలను డమ్మీలుగా మార్చిన ఫ్యూడల్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. పేదలకు పెత్తందారులకు పోటీ అంటూ పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాల నిధులను దారిమల్లించి పెత్తందారులకు దోచిపెట్టిన రెడ్డి పెత్తందారు జగన్ మాత్రమేనన్నారు. ఇందిరా గాంధీ కాలం నుండి అమలవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా కమ్మ రెడ్డి బ్రాహ్మణ వైశ్య కార్పొరేషన్ల ఏర్పాటు చేసి లక్షల కోట్ల రూపాయలు దోచిపెట్టిన దళితుల మేనమామ జగన్ మోసాన్ని దళితులు గ్రహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఫండ్స్ కూడా నిలిపివేసిన అంబేద్కర్ అభిమానం వాసుడు జగన్ మాత్రమేనన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసినంతమాత్రాన జగన్ను దళితులు నమ్మరని జగన్ నిలిపివేసిన దళిత సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరించాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, పావుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 39వ రోజు చేరిన అంగన్వాడీల సమ్మె



ఒంగోలు, మేజర్న్యూస్ : అంగన్వాడీ లేక సమ్మె 39వ రోజుకు చేరింది ఈ సమ్మెకు దీక్ష 24 గంటల దీక్షలకు గిద్దలూరు ప్రాజెక్ట్ నుంచి అంగన్వాడీలు హాజరైయ్యారు. సమ్మె శిబిరానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. సమ్మె శిబిరాన్ని దీక్షలు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ నరసింహ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, దీక్షలు ప్రారంభించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు వ్యవసాయ కార్మికులకు పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడీలకు పౌష్టికాహారం ఇవ్వాల్సిన బాధ్యత లేదా ఈరోజు 39 రోజులుగా దీక్షలు చేస్తా ఉన్నారు. అంగన్వాడీలకు అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం అందరికీ ఆహారం తిండి భర్త కూడు గుడ్డ ఇవన్నీ ఇవ్వకుండా వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విగ్రహావిష్కరణ చేయమని అంబేద్కర్ ఆశయం కాదు అంబేద్కర్ ఆశయానికి విరుద్ధమైన పనులు ప్రభుత్వం చేస్తూ అంగన్వాడీ లని టెర్మినేషన్ చేయడం అనే దుర్మార్గమైన చర్య మీ బెదిరింపులకు మేము ఏమి భయపడము ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు టెర్మినేషన్ ఆర్డర్ ను ఉపసంహరించుకోవాలని అన్నారు.

# తండ్రికి దహన సంస్కారాలు చేసిన కూతురు



ముండ్లమూరు, మేజర్న్యూస్: కన్న కూతురు తండ్రి చితికి నిప్పుటించిన సంఘటన మండలం లోని పోలవరంలో జరిగింది. నవమాసాలు మోసి పెంచి పెద్దచేసి జీవితంలో ఒక స్థాయికి తీసుకువచ్చిన ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలు రుణం తీరుస్తారని కోరుకుంటారు. కొన్ని కుటుంబాలలో పిల్లలు లేక, మగ సంతానం లేక తమ రుణం తీర్చే వారి కోసం ఎదురు చూస్తుంటారు. నవ సమాజంలో స్త్రీ, పురుషులు ఎవరైనా సరే తల్లిదండ్రులు రుణం తీర్చవచ్చు అనే దానికి నిదర్శనం. వివరాల్లోకి.. వెళితే ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన గంగినేని ఆదినారాయణ, పద్మ దంపతులకు అనూష, మంజూష ఇరువురూ కుమార్తెలున్నారు. పెద్దమ్మాయి అనూషను మార్టూరు మార్కెటింగ్ యార్డు మాజీ చైర్మన్ పమిడి రత్తయ్య కుమారుడితో వివాహం జరిపించారు. పదేళ్ళుగా ఇరువురూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు అమెరికాలో స్థిరపడ్డారు. ఆదినారాయణకు వారం రోజులుగా ఆరోగ్యం బాగా లేక గుంటూరు హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయన కుమార్తె అమెరికా నుంచి వచ్చి తండ్రి మృతదేహం చూసి బోరున విలపించింది. తన తండ్రిపై ఉన్న మమకారంతో సంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు పూర్తి చేసింది.

# అక్టోపస్ విభాగం ఎస్పీని కలిసి ముస్లీం జాగరణ్ మంచ్ ప్రతినిధులు



ఒంగోలు, మేజర్న్యూస్: అక్టోపస్ విభాగం ఎస్పీ బి. రవిచంద్రని మంగళగిరి కార్యాలయంలో ముస్లీం జాగరణ్ మంచ్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగ కలిశారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్ బి, వాయిస్ ఆఫ్ ముస్లీం నేషనల్ కన్వీనర్ మహమ్మద్, ఎస్టీ, నాయ్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు మేఘావత్ సుగ్రీవ్ నాయక్, వైఎస్ఆర్ సిపీ రాష్ట్ర మహిళా నాయకురాలు షేక్ సుల్మా సుల్తానాలు కలిశారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేదీన ఒంగోలులో ఇస్లాంపేటలో మహిళా గర్జన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మహిళా రక్షణ, భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మహిళా రక్షణకు ప్రభుత్వ పరంగా పెద్ద పీట వేయాలని పేర్కొన్నారు. మహిళలపై దాడులకు పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించే విధంగా తమ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు.


జన్మదిన
శుభాకాంక్షలు
జన హృదయనేత, యంగ్ &
డైనమిక్ లీడర్, మా అన్న
గౌ॥ శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
ఆర్ల శివరాం ప్రసాద్
టి.డి.పి నాయకులు
కూరపాటి శ్రీను
ముండ్లమూరు మండలం టి.డి.పి అధ్యక్షులు
శ్రీ గోరంట్ల రవికుమార్
గౌ॥ శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారు
రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు
యాదగిరి వాసు
దరిశి పట్టణ
టి.డి.పి అధ్యక్షులు
బి. ఓబుల్ రెడ్డి
తాళ్ళూరు మండలం
టి.డి.పి అధ్యక్షులు
ఎన్. శివకోటేశ్వరరావు
దొనకొండ మండలం
టి.డి.పి అధ్యక్షులు
పి. నెమిలయ్య
కురిచేడు మండలం
టి.డి.పి అధ్యక్షులు
తెలుగుదేశం పార్టీ అభిమానులు - దరిశి నియోజకవర్గం

## వైసీపి ఇంచార్జి దద్దాలను కలిసిన నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైసీపి అధిష్ఠానం కనిగిరి నియోజకవర్గం వైసీపి ఇంచార్జిగా ప్రకటించిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లెకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, నియోజకవర్గ వైసీపీ నాయకులు ముత్యాలనారాయణరెడ్డి(సర్పంచ్) మర్యాద ´పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపి అధిష్ఠానం, వైసీపి రాష్ట్రఅధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అన్నివిధాల ఆలోచించి సమర్థుడు విద్యావంతుడు, సేవాగుణం కలిగినవ్యక్తి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను కనిగిరి ఇంచార్జిగా ప్రకటించారని నియోజకవర్గంలోని వైసీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, నామినేటెడ్ పదవులు ఉన్నవారు, కార్యకర్తలు అధిష్ఠానం, అధినేత జగన్మోహనరెడ్డి నిర్ణయానికి కట్టుబడి ప్రతిఒక్కరం దద్దాల నారాయణయాదవ్ నాయకత్వాన్ని స్వాగతించి కనిగిరి నియోజకవర్గంలో వైసీపి విజయానికి కృషిచేద్దామని ముత్యాల నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దద్దాలను కలిసిన వారిలో ముత్యాల నారాయణరెడ్డి వెంట పలువురు మండల నాయకులు ఉన్నారు.





## సంకల్ప సభకు బయలు దేరి వెళ్లిన వైకాపా కార్యకర్తలు

**- జండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జడ్పి ఛైర్‌పర్సన్, మాజీ ఎమెల్యే**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగే సామజిక సమతా సంకల్ప సభకు నియోజకవర్గం లో నుండి వైకాపా కార్యకర్తలు, నాయకులు బయలు దేరి వెళ్లారు. విజయవాడ నడిబొడ్డులో 206అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సామజిక న్యాయం మహా శిల్పం శుక్రవారం సి.యం జగన్‌కు అంకితం చేస్తున్నారు. అనంతరం ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియంలో సభ జరగనుంది. ఆ సభకు నియోజకవర్గం నుండి 20బస్సులు, 15కార్లలో బయలు దేరి వెళ్లారు. ఈ ర్యాలీని శంకరాపురం వద్ద జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా విజయవాడ బయలు దేరి వెళ్లారు.

## అంగన్వాడీలకు వెంటనే న్యాయం చేయాలి

**- కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య డిమాండ్**

**- 39వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె**

టంగుటూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు వెంటనే న్యాయం చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య డిమాండ్ చేశారు. 39వ రోజుకు చేరిన అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతూ బాలకోటయ్య



మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు బెదిరింపు నోటీస్‌లు జారీ చేయటం దుర్మార్గమన్నారు. పండుగ రోజుల్లో కూడా పస్తులతో ఉండే విధంగా పిల్లలు, భర్త, కుటుంబాన్ని వదిలి పెట్టి రోడ్డున పడే విధంగా వైసిపి ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అంగన్వాడీలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి యంకె బేగ్ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టీ.రాము, కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజెస్, పి.బాబురావు అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.శేషమ్మ, జి.సుభాషిణి, కె.హేమలత, కృష్ణవేణి, ఆశాబి, వై.విజయ, శ్రీదేవి, సత్యవతి రత్నకుమారి, కమరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## కులగణాలపై సర్వే ప్రారంభం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 19వ తేదీ నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కులగణాలపై సర్వే కార్యక్రమం శుక్రవారం ప్రారంభించినట్టు ఎంపీడీవో కే.జలాజాస్మి తెలిపారు.



అయితే కొన్ని సాంకేతిక కారణాలవల్ల సర్వరు పనిచేయకపోవడంతో శుక్రవారం ఈ కులగణాల కార్యక్రమం పూర్తిగా చేయలేకపోయారు. అయితే ప్రతి ఇంటికి వెళ్లి కుల మతాల వారి వివరాలు సేకరించి గ్రామ వాలంటీర్లు లబ్ధిదారులతో తంబు వేయించాలని ఎంపీడీవో తెలిపారు. వావిలేటిపాడు గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, గ్రామ వాలంటీర్లు ద్వారా ఈ కులగణాల సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలి: ఏపిటిఎఫ్

కనిగిరి, మేజర్‌న్యూస్: జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని, సత్వర జీతాల చెల్లింపుకు సహకరించాలని కనిగిరి ఎస్‌టిఓను ఏపిటిఎఫ్



నాయకులు పి.రాజ్ కుమార్, షేక్ నాయబ్ రసూల్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ప్రతి నెల జీతాల కోసం ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా ఆలస్యం చేయ వద్దని కోరారు. ఎప్పటిలాగే జీతాలు త్వరగా చెల్లింపుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ కనిగిరి జోన్ నాయకులు హజరత్ రెడ్డి, పాకల శ్రీను, షేక్ హుస్సేన్, తోట శ్రీనివాసులు, కెవి సుబ్బయ్య, కె.రామ్మోహన్, ఒంగోలు వెంకటేశ్వర్లు, బత్తుల రవీంద్ర, చంద్ర శేఖర్, రఫీ, రాములు, హమ్మద్, ఎలికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరుపాడులో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్య అధికారులచే చేపట్టిన ఈ కార్యక్రమంలో 332 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్టు ఎంపీడీవో కే.జలజాశ్మి తెలిపారు. అందులో 40 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు



నిర్వహించి 24 మందికి కంటి అద్దాల కొరకు సిఫారసు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరమని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడటం వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ పి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో గెలుపొందిన విజేతలకు అభినందనలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినట్టు మండల కోఆర్డినేటర్ ఎన్టి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వద్దినేనివారిపాలెం, కే.బిట్రగుంట బాలికల విభాగంలో బ్యాడ్మింటన్ ఆటల పోటీల్లో వద్దినేనివారిపాలెం బాలికలు కైవసం చేసుకున్నారు. అదే మాదిరిగా పురుషుల విభాగంలో చింతలపాలెం బ్యాడ్మింటలో కే.బిట్రగుంట వీరు ఫైనల్ ఆటలో చింతలపాలెం కైవసం చేసుకున్నట్టు మండల కోఆర్డినేటర్ ఎన్టి ప్రసాద్ విలేకరులకు తెలిపారు. ఈ ఆటల పోటీల కార్యక్రమంలో ఎంపీడీవో కే.జలాజాస్మి గెలుపొందిన విజయతలకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిషోర్, షేక్ షఫీ పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పరిశీలించిన ఎంపీడీవో నరసయ్య

కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన మండలంలో శుక్రవారం నాడు ఎంపీడీవో నరసయ్య ఆధ్వర్యంలో 13 మంది నోడల్ అధికారులు, 102 మంది సచివాలయ సిబ్బంది, 235 మంది వాలంటీర్ల ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం వాలంటీర్ల మొబైల్లలో నిర్దేశించిన యాప్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, కుల గణన ద్వారా సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని, దీని ద్వారా సమాచారాన్ని



ఇచ్చిన కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని కావున ప్రతి కుటుంబ యజమాని కూడా తమ కుటుంబానికి సంబంధించిన సంక్షిప్త సమాచారాన్ని తమ సిబ్బందికి తెలియజేయాలని అలాగే వారి సమాచారం కూడా గోప్యంగానే ఉంటుందని దీనికి ప్రభుత్వం పూర్తిస్థాయి బాధ్యత వహిస్తుందని ఆయన తెలియజేశారు. అలాగే సిబ్బంది సర్వేకు సంబంధించిన సమాచారం ఆ కుటుంబం దగ్గరికి వెళ్లి తీసుకునే ముందు వారికి సంబంధిత సర్వే గురించి వివరించి సంబంధిత కుటుంబ సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలో ఆయా సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించడం జరిగింది. సిబ్బంది అందరూ కూడా బాధ్యతగా వ్యవహరించి, సర్వేను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచి పేరు తీసుకొచ్చి, నిర్దేశించిన సమయంలోపు సర్వేను పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో మండల శాఖ నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 13 మంది యువకులు టీడీపిలో చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత అభివృదే నా అజెండాగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెలిగండ్ల మండలం గన్నవరం



చెందిన 13 మంది యువకులు వైసీపీ వీడి టీడీపీలో చేరగా ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మీద నమ్మకం నా మీద అభిమానంతో పార్టీలో చేరినందుకు ఋణపడిఉంటానని ఆయన అన్నారు. అందరం కలసికట్టుగా ఉందాం. అభివృద్ధి చేసుకుందాం అని కోరారు. నాడు ఎమ్మెల్యేగా ఇక్కడ ఎంతో చేశా... తిరిగి గెలిచిన తరువాత ఇంకా చేసి చూపిస్తానని పార్టీలో చేరిన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తిలో నియోజకవర్గ సమన్వయకర్త నాగార్జున పరిచయ కార్యక్రమం

### – ముఖ్యఅతిథిలుగా జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదురెడ్డి

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌ః సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమం 20వ తేది శనివారం మధ్యాహ్నం 1 గంటకు మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సంతనూతలపాడు శాసనసభ్యులు టి.జె.ఆర్.సుదాకర్‌బాబు, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పాల్గొంటారని, కావున మండలంలోని వైఎస్సార్‌పార్టీ ముఖ్యనాయకులు, ఎంపిపి, జడ్‌పిటిసి, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, జెసిఎస్ కన్వీనర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ అనుబంద విభాగాల నాయకులు, పిఎసియస్ త్రిమెన్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, గ్రామ వైఎస్సార్‌పార్టీ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, రాష్ట్ర మండల, జిల్లా స్థాయి పదవిలో ఉన్న నాయకులు, కార్పోరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు అందరూ తప్పక హాజరుకావాల్సిందిగా మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జేసిఎస్ మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చిన్నపరెడ్డి మస్తాన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, జెసియస్ టౌన్ వైఎస్సార్ సీపి కన్వీనర్ మంచా హరికృష్ణ ఒక ప్రకటనలో కోరారు.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్భరామైన చర్య అని, పేద గర్భిణులకు బాలింతలకు చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీల వేతనాన్ని గత ఎన్నికల నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కంటే ఎయ్యి ఎక్కువ ఇస్తానన్న మాట తప్పి ఎస్మా లాంటి నిరంకుశ చట్టాలు తేవడం అమానుషం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ముండ్లమూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ గడచిన నాలుగున్నర ఏండ్లలో నిత్యవసర వస్తువుల ధరలను నిత్యం పెరుగుతూనే ఉన్నాయి. పెట్రోల్ ధరలు, బస్సు, కరెంటు చార్జీలు పాలకులు పెంచుకుంటూ పోతున్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కాదు గౌరవ వేతనమే ఇస్తామంటున్న 26 రోజులు సమ్మె చేశాక అర్జెంటుగా వారిది అత్యవసర సర్వీస్గా వారిని ఉద్యోగులుగా గుర్తించి అత్యవసర పరిస్థితిలో ప్రయోగించే యస్మాను పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రహిత్యానికి అహంకారానికి పరాకాష్ట ప్రజాతంత్ర వాదులంతా ఈ చర్యను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.అంగన్వాడీలకు వేతనం ఎంత ఇస్తున్నారు నెలకు టీచర్కు రూ.11,500లు ఆయాకు రూ.7వేలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వీరు పేద పిల్లల కుటుంబాలకు వివిధ రూపాల్లో సేవలందిస్తున్నారు. ఇవి కాక ప్రభుత్వం ఉపయోగిస్తున్న నానా రకాల పనులు చేస్తున్నారు. వీటితోపాటు అధికారులు రాజకీయ నేత్ర వేధింపులు ఇంకా రకరకాల రికార్డులు రాయాలని అనేక యాప్‌లో ప్రభుత్వానికి సమాచారాన్ని ఇవ్వాలి ఇన్ని చేస్తున్నారు సీఎం ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును మాత్రమే అమలు చేయమని రాష్ట్రంలో పెత్తందారులకు పేదలకు మధ్య యుద్ధం జరుగుతున్నదని నిత్యం సీఎం చెప్పుంటారని ఆచరణలో మాత్రం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.హనుమంతరావు, రైతు సంఘం నాయకులు జి.సత్యం, అంగన్‌వాడి నాయకులు అజిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కాలరాసిన జగన్



దర్శి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాని ఆవి ష్కరణ చేస్తున్న సి.యం జగన్ అంబేద్కర్ రాజ్యాంగంను నాశనం చేశాడని సి.ఐ.టి.యు నాయకులు రంగారావు అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ 39 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై దాడి చేయిస్తున్న ముఖ్యమంత్రి మొండి వైఖరిని ప్రజలందరూ వ్యతిరేకించాలని సిఐటియు దర్శి నియోజక వర్గ కార్య దర్శి తాండవ రంగారావు అన్నారు. యం.పి.డి.ఓ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బాలమ్మ, తిరపతమ్మ, నాగమణి, దేవి బాయి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విజయవాడలో 205 అడుగుల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య మంత్రి ఆయన రాసిన రాజ్యాంగాన్ని నాశనం చేసి, హక్కులు కాలరాసి, ఆయన భావాలను పాతాళంలో పాతిపెడుతున్నారని ఆయన విగ్రహాన్ని ముట్టుకొనే అర్హత ఆయనకి లేదని విమర్శించారు. కలెక్టర్, సిడిపిఓ, సూపర్‌వైజర్స్, అధికారులు, పోలీసుల ద్వారా అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి మనోవేధనకి గురౌతున్నారని, జరగరానిది జరిగితే ఈ ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు, యువజన, సిఐటియు నాయకులు ఉప్పు నారాయణ, అంజిబాబు, ఈమని నాగేశ్వరరావు, సందు వెంకటేశ్వరరావు, సుజాతా, మాణిక్యం, లక్ష్మి దేవి, విజయా, మల్లేశ్వరి, చైతన్య భారతి, ప్రశాంతి, రంగమ్మ పాల్గొన్నారు.

## కళాకారుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలి

### నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజును కలిసిన అద్దంకి కళాకారులు



అద్దంకి, మేజర్ న్యూస్: నాటక కళాకారుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని బాపట్ల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గోవాడ శ్రీకాంత్ అన్నారు. నరసాపురం పార్లమెంటు సభ్యులు కనుమూరి ర ఘ ు ు రా మ ు కృ ష్ణ రా జు న ు హైదరాబాదులోని ఆయన నివాసంలో శుక్రవారం అద్దంకి కళాకారులు కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. వృద్ధ కళాకారులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కళాకారుల పెన్షన్లు, ప్రతి నియోజకవర్గంలో కళాకారులకు గృహ వసతి, బస్సు చార్జీలో రాయితీ, రంగస్థలం నాటక కళాకారుల గుర్తింపు కార్డులు, వంటి పలు సమస్యలు పరిష్కరించడానికి శ్రీకాంత్ కోరారు. జీవో నెంబర్ 7 ద్వారా చింతామణి నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో నిషేధం ఎత్తివేయాలని కోరుతూ కళాకారుల తరఫున హైకోర్టులో పిటిషన్ వేసిన రఘురామకృష్ణంరాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాల వారికి అందించే కీలక పాత్రలో రంగస్థలం కళాకారులు కీలకపాత్ర వహిస్తున్నారని అటువంటి కళాకారుల సమస్యల పరిష్కరిం చేందుకు రానున్న పార్లమెంటు సమావేశాల్లో మాట్లాడతానని ఎంపీ అన్నారు. రఘురామకృష్ణంరాజును కలిసిన వారిలో బాపట్ల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గోవాడ శ్రీకాంత్ తో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ సాస్కృతిక విభాగం అధికార ప్రతినిధి చేబ్రోలు వెంకటసుబ్బయ్య, తెదేపా అద్దంకి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షులు జయ బాబు ఉన్నారు.

## న్యాయవాదులు నిరసన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి బార్ అసోసియేషన్ న్యాయవాదులు దర్శి కోర్ట్ ఆవరణలో నిరసన తెలిపారు. భూ యాజమాన్యం హక్కుల చట్టంను రద్దు చేయాలనీ కోరుతూ నిరసన తెలిపారు. భూ హక్కుల చట్టం వలన రాబోయే రోజుల్లో ప్రజలు తమ భూములను కొల్పయే ప్రమాదం ఉంది అని కక్షి దారులకు వివరించారు. కరపత్రాలు పంచి పెట్టి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పరిటాల సురేష్, గడ్డి శ్రీనివాసులు, చెన్న కేశవులు, రవి, రాజ్ కుమార్, మనోరమ, వెంకటేశ్వర్లు, శ్రీనువాసరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ పోరాటానికి సిపిఎం మద్దతు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత 39 రోజులుగా చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మీ పోరాటం విజయవంతం కావాలని విజయవంతం అయ్యేంతవరకు ఈ ఉద్యమం కొనసాగాలని పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. వెలిగండ్ల మండల కేంద్రంలో పోరాట శిబిరంలో పాల్గొని వీరు ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మడమతి పనే మాట తప్పని ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా అంగనవాడీలకు మీరిచ్చిన మాటలు ఏమైనాయని ప్రశ్నించారు. కనీస వేతనానికి నోచుకోని అంగనవాడి అక్క చెల్లెమ్మలకు తెలంగాణ కన్నా వెయ్యి రూపాయల అదనంగా ఇస్తామని మీరు చెప్పలేదని ప్రశ్నించారు. చెప్పిన మాట నిలబెట్టుకోవటకపోవడంలో ఆంతర్యమేమిటి దీనిని ఏమంటారో మీరే సెలవు ఇవ్వాలని కోరుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఒకరు డబ్బులున్నా ఇవ్వమని మరొకరు మీ మంత్రులు మాట్లాడడం చూస్తుంటే అంగనవాడి వర్కర్ల పట్ల మీ ప్రేమ ఏంటో అర్థం అవుతుందన్నారు ఓట్ల కోసం హామీలు ఇవ్వడం పదవిలెక్కిన తర్వాత హామీలు మాట మార్చడం తగదన్నారు ఇచ్చిన మాట అమలు జరిగేంత వరకు పోరాటం కొనసాగాలని ఈ పోరాటంలో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సిపిఎం పార్టీ మీ వెంట ఉంటుంది అని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద ప్రజలకు అంగనవాడి కేంద్రం పౌష్టికాహారం అందిస్తూ అండగా ఉందని నేడు సమ్మె కారణంగా 39 రోజులపాటు పౌష్టికాహారం అందక చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. మీ పోరాటంలో వ్యవసాయ కార్మిక కుటుంబాలను మీతో పాటు అండగా నడిపిస్తామని ఈ సందర్భంగా వీరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు రఫియా తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వెళ్లిన వైసీపీ శ్రేణులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి దర్శి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలు గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు విజయవాడలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండల మాజీ ఎంపీపీ గోళ్ళపాటి మోషే, వైసిపి జిల్లా యూత్ కార్యదర్శి జక్కుల రామకృష్ణ, ఎస్సి సెల్ అధ్యక్షులు పి.దేవదానం, వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.



## తెలుగుదేశం పార్టీలో చేరిన 27 కుటుంబాలు

గుడ్లూరు, మేజర్ న్యూస్ : గుడ్లూరు మండలం ఏలూరుపాడు గ్రామానికి చెందిన 27 కుటుంబాల వారు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారంతా పసుపు కండువాలు కప్పుకున్నారు.



గ్రామానికి చెందిన పొనుగోటి బ్రహ్మయ్య, పొనుగోటి చిన్న బ్రహ్మయ్య, పొనుగోటి శివకుమార్, దన్యాసి మురళి, స్వర్ణ బ్రహ్మయ్య, యద్దల నాగరాజు, యద్దల వినయ్, బొజ్జ సురేష్ కుమార్, బొజ్జ మస్తాన్, స్వర్ణ కొండయ్య, జంగాల మాలకొండయ్య, బొజ్జ యేసురత్నం, పొనుగోటి చెన్నమ్మ, యద్దల కొండయ్య, ధన్యాసి కృష్ణవేణి, రవణమ్మ, ఎస్ కొండయ్య,



యద్దల వెంకటరమణ, స్వర్ణ మాల్యాద్రి, పొంతగాని ప్రవీణ్ కుమార్, గంట రమణయ్య, బోల్లపల్లి శ్రీవాణి, చౌటూరి అగ్గియ్య, దన్యాసి కొండయ్య, యద్దల మాలకొండయ్య, స్వర్ణ మాల్యాద్రి టిడిపిలో చేరారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పాత, కొత్త నాయకులందరం కలిసి పనిచేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిమ్మకాయ రమణయ్య, గద్దగుంట శ్రీనివాసులు గద్దగుంట రామకృష్ణ, మాలకొండయ్య, పొట్టేల మురళి, మద్దసాని శ్రీనివాసులు, చిత్తారి మల్లికార్జున, పోలుగంగు కృష్ణ, పర్రే రామారావు, ఆవుల శ్రీనివాసులు షేక్ రఫీ ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన అభిమానులు

జరుగుమల్లి, మేజర్న్యూస్: విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ఈ



కార్యక్రమంకు జరుగుమల్లి మండలం వైసిపి కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. వీలు పోయేందుకు గ్రామాలలో వాహనాలు సౌకర్యం బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ తెలిపారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు చేపట్టడం గొప్ప విశేషమని మరోసారి మండల కన్వీనర్ గుర్తు చేశారు.

# మా చెరువులో నీళ్లు పంట పొలాల్లోకి పెడితే ఊరుకోం

**- అడ్డుకున్న చింతలపాలెం ఎస్సీ కాలనీ ప్రజలు**

**- సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోండి**

**- జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు**

జరుగుమల్లి, మేజర్న్యూస్: మండలంలోని చింతలపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 46 ఎకరాల నేతి వారి కుంట చెరువు ఉంది. అయితే ఈ చెరువు సమీపంలో రైతులు పంట పొలాలు ఉండటంతో చెరువుల నుంచి నీళ్లను తమ పంట పొలాలకు మోటార్ ద్వారా పంటపొలాలకి నీళ్లు తరలిస్తున్నారు. అయితే ఈ చెరువులో నీళ్లు చింతలపాలెం ఎస్సీ కాలనీ ప్రజలకు వాడుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతున్నాయని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ చెరువులో నుంచి పంగులూరివారి పాలెం గ్రామ రైతులు తమ సాగుచేసిన పంట పొలాలకు చెరువులో నుంచి నీళ్లను ఇంజన్ మోటార్ ద్వారా వాడుకుంటున్నారు. అయితే చింతలపాలెం కాలనీ ప్రజలు ఉన్న చెరువులో నీళ్లు కాస్త నీళ్లు బయటకి పోతుంటే మాకు వాడుకునేందుకు నీళ్ల ఇబ్బంది అంటూ కావున ఇక్కడ నుంచి ఇంజన్లు మాటలను తొలగించాలని అంటూ చింతలపాలెం కాలనీ ప్రజలు పంగులూరివారి పాలెం, చింతలపాలెం రైతులు సాగు చేసి పంట పొలాలకు పంపిస్తున్న చెరువుల నుంచి పంపించిన నీళ్లను అడ్డుకున్నారు గతంలో ఈ చెరువులో నీళ్లు ఎస్సి కాలనీ ప్రజలకు వాడుకునేందుకు ఇవ్వటం జరిగిందని, ఈ నీళ్లు ఇంజన్ మోటార్ ద్వారా



రైతులు సాగు చేస్తే రాబోయే ఎండాకాలంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటామన్నారు. ఇక్కడ నీళ్లను ఏర్పాటు చేసిన మోటర్‌ను తొలగించాలంటూ అడ్డుకున్నారు. ఈ విషయం కాస్త పోలీసులకు సమాచారం అందింది. దీంతో జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు నేతి వారి కుంటచెరువును పరిశీలించారు. అక్కడున్న మోటార్లను ద్వారా నీళ్లు పంట పొలాలకు పంపించడం గమనించారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప గొడవలకు ఘర్షణలకు పాల్పడకూడదని అక్కడున్న వాళ్లకి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు ఒకవేళ పాల్పడితే వాళ్లపై కేసులు నమోదు చేస్తామంటూ ఎస్సై తెలిపారు.

## బకాయిలు చెల్లించాలని నిరసన ర్యాలీ

పొదిలి, మేజర్న్యూస్: యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన పొదిలి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉద్యోగులు ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి హాజరై సిపిఎస్ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్సి డిఏ బకాయిలు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చెల్లించాలని జడ్పిపిఎఫ్ ఏపీ జిఎల్ఐ లోన్లు క్లోజర్లు వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 185 నెలల




డిఏ బకాయిలు చెల్లించాలని సంపాదిత సెలవులు సంబంధించిన నగదు చెల్లించాలని ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటీ, కమిటేషన్ రిటైర్డ్ అయ్యే రోజునే చెల్లించాలని నిరుద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహించాలని ఉద్యోగులు ఉపాధ్యాయులకు 30 శాతం అయ్యార్తో పిఆర్సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బుజిబాబు, పొదిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.సత్యనారాయణ రెడ్డి, పాలడుగు వెంకటేశ్వర్లు, కొనకనమెట్ల ప్రధాన కార్యదర్శులు ఎస్.కామేశ్వరరావు, సీనియర్ కామ్రేడ్స్ ఆర్.వెంకటేశ్వర్లు హెచ్ఎం చావలి మురళి, చవలం వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, వి.సుదర్శన్ రెడ్డి, తాళ్లూరి చినబాబురావు, సిహెచ్ మల్లికార్జునరావు, ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, సంజీవరావు, శివరాత్రి శ్రీను, వెన్నెల మల్లికార్జున రావు, లుక్కాని వెంకటేశ్వర్లు, కొమర చిన్న నరసింహం, కాసు తిరుపతిరెడ్డి, కృపారావు, ఆలీ, నారాయణరెడ్డి, నాగార్జున, సుబ్బారావు, కాసింసా, సిహెచ్ఎంకె ప్రసాద్, కాట్రగడ్డ సుబ్బారావు, పి.చిన్న,ఆశీర్వాదం, వై.గురవయ్య, కేశవరావు, మోహన్ రావు, విజయ గోపాల్ చంద్రశేఖర్, జి.శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు నివాళి

**- 39వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసనలు**

మద్దిపాడు, మేజర్న్యూస్: శుక్రవారం అంగన్వాడీల సమ్మెలో భాగంగా 39వ రోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ



సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంక సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి అందరికీ సామాజిక న్యాయాన్ని చేస్తానంటుందని, అంగన్వాడీలు 39 రోజులుగా రాష్ట్రంలో 1,08,000 మంది మహిళలు సమ్మె చేస్తున్న వీళ్ళ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఏ ప్రజలకు సామాజిక న్యాయాన్ని ప్రభుత్వం అందిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు పదవులు ఇచ్చినంతమాత్రాన ప్రజలందరికీ సామాజిక న్యాయం జరగదని, వారికి ఆర్థికంగా అభివృద్ధికి తోడ్పడినప్పుడు మాత్రమే సామాజిక న్యాయం అమలు జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జయప్రద, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సమ్మె శిబిరం వద్ద మద్దిపాడు మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వచ్చి తమ మద్దతును తెలియజేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- ఎస్ఐ వెంకట సైదులు**



పొదిలి, మేజర్న్యూస్: పొదిలి - మార్కాపురం అడ్డరోడ్డు వద్ద వాహనాలను ఎస్ఐ వెంకట సైదులు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ఎస్ఐ నిర్వహించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట సైదులు హెచ్చరించారు.

## ప్రతి ఇంటిని బూత్ కమిటీలు సందర్శించాలి



పొదిలి, మేజర్న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పొదిలి పట్టణంలోని 3, కాటూరివారి పాలెంలోని 18, 19, బుచ్చెనపాలెం, రాజుపాలెంల వార్డు, బూత్ కమిటీ, వార్డ్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ కమిటీలు, వార్డు కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డ్ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడకు తరలి వెళ్లిన అంబేద్కర్ అభిమానులు



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: స్థానిక మండలం నుంచి విజయవాడలో జరుగు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పండుగకు తరలి వెళ్ళన అంబేద్కర్ అభిమానులు, మండల అధికారులు మహిళలు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ పేదల పాలిటి పెన్నిధి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని మన నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మంచి మనసుతో పేదలందరినీ ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆలోచనతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి దళితులు గర్వపడే విధంగా ప్రారంభోత్సవం చేస్తున్నారంటే పేద ప్రజలపై ఉన్న నమ్మకమని అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి కాకుండా ఇతర దేశాల్లో కూడా ఆయన విగ్రహాలు ఉన్నాయని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర దేశాల్లో మన రాజ్యాంగాన్ని ఫాలో అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ ఎక్కటీ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచి సానికొమ్ము మధు రెడ్డి, హనుమంతుని పాడు సర్పంచ్ కత్తి రాజారావు, సచివాలయ కన్వీనర్ మద్దీ తిరపతయ్య, గడ్డం తిరపతయ్య, అధికారులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో విఫలమైన ప్రభుత్వం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం సెంటర్లో గల అంగన్వాడీలు గత 39 రోజులుగా దీక్షలు కొనసాగిస్తున్న మొండి చేయి చూపిస్తున్న ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు ఆయా పండగలు అని సైతం పక్కనపెట్టి వారి ఇళ్లల్లో ఉండే ముసలి వాళ్ళని చిన్నపిల్లలని వదిలేసి గత 39 రోజులుగా దీక్షాశివరాల్లోనే దుమ్ముకు ధూళిని పట్టించుకోకుండా దీక్షలు కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు రాబోయే ఎన్నికలలో మా సత్తా చూపిస్తామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఇందులో భాగంగా సిఐటియు నాయకులు షేక్ అన్వర్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కొరకు 480 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి విజయవాడ నడిబొట్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం ఆ అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగాన్ని అమలు చేయడంలో విఫలమైంది ప్రభుత్వం తక్షణమే అంగన్వాడి కార్యకర్తల ఆయమ్మల బాధను వాళ్ళ ఏడుపులను విని వారిపై ప్రభుత్వం తక్షణమే వాళ్లకు గోడుని వినాలని కోరారు. అలాగే ఏఐటిసి నాయకులు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎం వి రాజుపాలెంలో ఇంటింటా అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అయోధ్య లో ఈనెల 22వ తేదీన శ్రీరాముని విగ్రహం ప్రతిష్టించనున్నందున నేపథ్యంలో అయోధ్య నుంచి వచ్చిన రాముల వారి అక్షింతలను ఎంవి రాజుపాలెం లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్షంతలను గ్రామములోని వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆట్ల హరిబాబు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఏడుకొండల రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిళలు, తదితరులు ఉన్నారు.

## విజయవాడ తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాణ దాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తరలి వెళ్లారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో భట్టిప్రోలు ఎంపీపీ దావులూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చన్నయ్య ల ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు,పలు వాహనాలలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాశిల్పం రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికమని గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి చన్నయ్య అన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే సమగ్ర కులగణన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి సమగ్ర కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. మండలం లోని ఓలేరు గ్రామ సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు నిర్వహిస్తున్న కులగణన సర్వేను ఎంపీపీ దావులూరి లలిత మల్లేశ్వరరావు మరియు సర్పంచ్ మేరుగ రంగారావు లతో కలిసి శుక్రవారం పరిశీలించారు.యాప్ నందు వివరాలను సరిగా నమోదు చేయాలని సిబ్బందికి మరియు వాలంటీర్లకు సూచనలు ఇచ్చారు.ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాటలో నడుస్తున్న ముఖ్యమంత్రి రెండు చారిత్రాత్మక ఘట్టాలకు శ్రీకారం చుడుతున్నారని,ఒకటి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కాగా,రెండోది సమగ్ర కులగణన అని అన్నారు.ప్రస్తుతం అందిస్తున్న పథకాలు ఇంకెవరికైనా అందడం లేదో తెలుసుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంది ఆమె అన్నారు. రాష్ట్రంలో ఉన్న 726 కులాల సర్వే ఆన్లైన్ యాప్ నందు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎంపీడీవో జి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ వారం రోజులు పాటు సచివాలయ స్థాయిలో ఆన్లైన్ యాప్ నందు సర్వే నిర్వహిస్తున్నామని,ఎవరైనా మిగిలిపోతే తర్వాత సచివాలయం నందు సర్వే నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ,గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# చేనేత మహాసభలను విజయవంతం చేయండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.స్థానిక రైలు పేటలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభలు ఈనెల 20,21 తేదీల్లో గుంటూరు జిల్లా మంగళగిరిలోని మార్కండేయ పద్మశాలియ కళ్యాణ మండపం నందు రెండు రోజులపాటు ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి,స్వదేశీ వస్త్రాలను ధరించండి అని మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి విదేశీ వస్త్రాలను దగ్ధం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని మలుపు తిప్పిన చరిత్ర చేనేత పరిశ్రమకు ఉందన్నారు.అలాంటి చేనేత పరిశ్రమ పట్ల పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా రోజురోజుకు పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నందుతో నేతన్నలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేనేతపై జిఎస్టిని విధించి నేతన్నలకు ద్రోహం చేస్తే రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం పేరుతో కార్మికులకు ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.చేనేత పరిశ్రమ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకునేందుకు జరుగుతున్న ఈ మహాసభలో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.ఈ సమావేశంలో చేనేత ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు,నందం జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## కులగణన సర్వే ప్రారంభం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని పంచాయితీ పరిధిలో కులగణన సర్వే కార్యక్రమాన్ని ఎంపిడిఓ కేవై కీర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 28 వరకు సర్వే జరుగుతుందని అన్నారు. అలానే అందుబాటులో లేనివారు స్థానిక గ్రామ సచివాలయాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో కులగణన సర్వే ప్రారంభం

సిఎస్ పురం, మేజర్ న్యూస్,,రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను శుక్రవారం మండలంలోని డిజిపేట సచివాలయం పరిధిలో తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, కులగణన సెక్టర్ నోడల్ అధికారి ఆర్. కొండారెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ కులగణన సర్వేలో తగుజాగ్రత్తలు తీసుకుని వివరాలు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేయాలని సర్వే పూర్తి అయ్యేంతవరకు సెల్ ఫోన్ మార్చరాదని అదేవిధంగా నెంబర్ కూడా మార్చకుండా ఉండాలని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కులగణన సర్వే పూర్తిచేయాలని సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు సూచించి సర్వే నమోదును పరిశీలించారు. అనంతరం మండలంలోని వి.బైలు, చెన్నపునాయునిపల్లె,కొత్తపల్లి, అంబవరం, రేగులచెలక, అయ్యలూరివారిపల్లె గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి గ్రామస్థులకు నిర్భయంగా ఓటువేయాలని పోలింగ్ కేంద్రాలవద్ద తగిన బందోబస్తు ఉంటున్నదని రాబోవు ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటింగులో పాల్గొనాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, నోడల్ అధికారి కొండారెడ్డి, పోలీసు అధికారి షేక్ జమీర్, హ్యూమన్ రైట్స్ గౌస్ బాషా, సచివాలయం సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# చలికాలంలో చంపేసేలా పొడిదగ్గు.. మీ ఇంట్లోనే మూడు గొప్ప ఆయుర్వేద నివారణలు



చలికాలం మొదలైన దగ్గరనుంచి జలుబు, దగ్గులతో ఇబ్బంది పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ముఖ్యంగా ఈ సీజన్లో దగ్గు వచ్చిందంటే ఒక పట్టాన వదలదు. కాస్త చల్లటి నీళ్లు తాగినా, చలిగాలి ఒంటికి తగిలినా దగ్గు మొదలవుతుంది. ఈ దగ్గు విపరీతంగా మారినప్పుడు కనీసం నిద్ర కూడా పోలేని పరిస్థితి వస్తుంది. విపరీతంగా ఛాతిలో నొప్పి రావడంతో పాటు, గొంతు నొప్పి కూడా బాధిస్తుంది.

### తులసి

పొడి దగ్గుకి మన ఇంట్లోనే అద్భుతమైన ఆయుర్వేద నివారణలు ఉన్నాయి. వాటిని గురించి తెలుసుకునేందుకే ఈ కథనం. పొడి దగ్గును తగ్గించడానికి తులసి ఎంతో బాగా పనిచేస్తుంది. తులసి ఒక ఆయుర్వేదిక దివ్య ఔషధంగా దగ్గుకి పనిచేస్తుంది. శ్వాస కోశ ఇబ్బందులు, శ్లేష్మాన్ని తొలగించడంలో తులసి ఎంతో బాగా ఉపయోగపడుతుంది . తులసి సహజ సిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్ కావడంతో ఇది ఇన్ఫెక్షన్ తో పోరాడుతుంది.

### అల్లం

పొడి దగ్గుని తగ్గించడానికి ఆయుర్వేదంలో దివ్య ఔషధంగా చెప్పబడిన మరొక పదార్థం అల్లం. అల్లం కఫాన్ని తగ్గించడంతో పాటుగా, ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. అల్లం గొంతు వాపుని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాల వల్ల ఇది పొడి దగ్గును కంట్రోల్ చేయడానికి ఉపయోగపడుతుంది. అల్లం, తేనెతో పాటు, అల్లాన్ని వేసి హెర్బల్ టీ తయారు చేసుకొని తాగినట్లయితే పొడి దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది.

### పసుపు

గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందడానికి, పొడి దగ్గు నుండి రిలీఫ్ పొందడానికి పసుపు చాలా బాగా పనిచేస్తుంది. వేడి పాలలో పసుపు వేసుకొని తాగడం వల్ల దగ్గు నుండి రిలీఫ్ లభిస్తుంది పసుపులో ఉండే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పొడి దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పసుపు రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అనేక ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా యాంటీ బాడీ ప్రతిస్పందనలను పసుపు ప్రేరేపిస్తుంది. పొడి దగ్గుతో బాధపడుతున్న వారు వీటిని ఉపయోగించడం వల్ల ఉపశమనం పొందుతారు.